RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



22 ఫిబ్రవరి 2025 శనివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:226

# మహిళా శక్తిని ప్రపంచానికి చాటుదాం

## ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి ని కూడా ఆహ్వానిద్దాం

## మహిళా సంఘాలకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క పెట్రోల్ బంక్ ఏర్పాటు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**నారాయణపేట్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి వీలుగా ప్రతి జిల్లా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తొలి దశలో జిల్లా కేంద్రాల్లో ఆ తర్వాత ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక్కొక్క పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకోవడానికి ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించాలని చెప్పారు.

మహిళా సంఘం ఆధ్వర్యంలో దేశంలోనే మొట్టమొదటిదిగా నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడారు.

“పట్టణ, గ్రామీణ సంఘాలన్న తారతమ్యాలు లేకుండా మహిళలంతా ఒక్కటే. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళల్ని స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా చేర్చాల్సిన అవసరం ఉన్నది. కోటి మందిని చేర్చుకుని అవకాశం వస్తే ఏదో ఒకరోజు మహిళలందరూ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మొత్తం మన మహిళా శక్తిని ప్రపంచానికి చాటుదాం. ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి ని కూడా ఆహ్వానిద్దాం.

ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తోంది. ప్రజా పాలనలో మహిళలకే తొలి ప్రాధాన్యత ఉంటుంది. వారు ఆత్మగౌరవంతో బతికినప్పుడే ఆ కుటుంబాలు నిలబడుతాయి. మహిళా సంఘాలకు ఇప్పటికే అనేక పనులు అప్పగించాం.

అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, స్కూళ్లల్లో పిల్లల యూనిఫామ్‌లు కుట్టించే కార్యక్రమాలను అప్పగించాం. ఐకేపీ కేంద్రాలు మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. మహిళా సమాఖ్యల ద్వారా 600 బస్సులు ఆర్టీసీకి అద్దెకు నడిపించే కార్యక్రమం ప్రారంభమైంది.

దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణలో 1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టే అవకాశం కల్పించాం. అదానీ, అంబానీలతో పోటీపడి సోలారు విద్యుత్ ఉత్పత్తి చేసే వ్యాపారాన్ని ఆడబిడ్డల చేతికి ఇచ్చాం. గ్రామాల్లో మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి వీలుగా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో అత్యంత ఖరీదైన మూడున్నర ఎకరాల స్థలంలో 150 స్టాల్స్ ఏర్పాటు చేశాం.

67 లక్షల మహిళా సంఘాల సభ్యులకు వెయ్యి కోట్ల రూపాయల మేరకు వెచ్చించి ఏటా రెండు చొప్పున 1.3 కోట్ల నాణ్యమైన చీరలు ఇవ్వాలని నిర్ణయించాం.

పాఠశాలల్లో ముఖ్యంగా ఆడపిల్లల బాధలు వారి తల్లులకే ఎక్కువగా తెలుస్తాయి. అందుకే స్కూళ్ల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. బడులను బాగా చూసుకోవాలి. నిధులు ప్రభుత్వం ఇస్తుంది. నిర్వహణ మీరు చూసుకోవాలి. నిర్వహణ సరిగా చేయకపోతే ప్రయోజనం ఉండదు. టీచర్లు రాకపోతే కలెక్టర్లకు ఫిర్యాదు చేయండి. టీచర్లు రాకపోతే ప్రభుత్వం ఎంత ఖర్చు చేసినా ప్రయోజనం లేకుండా పోతుంది.

ఊర్లో గుడి కోసం మనమంతా తలా ఒక చేయి వేసి ఎలా అభివృద్ధి చేసుకుంటున్నామో అదే తరహాలో బడిని కూడా ఆ రకంగా నిర్వహించుకోవాలి. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహించుకుంటామో బడిని కూడా అదే తీరులో చూసుకోవాలి” అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ , జూపల్లి కృష్ణారావు , ధనసరి సీతక్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , లోక్‌సభ సభ్యులు డీకే అరుణ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఉమ్మడి జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అప్పకపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు

## భూమి పూజ నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రంలో మొదటి విడతగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లి గ్రామంలో దళిత మహిళ బంగలి దేవమ్మ , భర్త నర్సింగ్ దంపతుల ఇంటి నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. ఇండ్ల నిర్మాణానికి పత్రాలు అందుకున్న గ్రామ మహిళలు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని కలిసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , మంత్రులు దామోదర రాజనర్సింహ గారు, జూపల్లి కృష్ణారావు , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , లోక్ సభ సభ్యురాలు డీకే అరుణ తో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎం.పి గడ్డం వంశీకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 21** ఎద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ చెన్నూరులోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలు పరిష్కారం అయ్యాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎంపీకి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులు మాట్లాడుతూ, నిన్న సీసీఐ (కాటన్ కార్పొరేషన్ అఫ్ ఇండియా ) అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నందుకు ఎంపీకి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. రైతుల సమస్యలను విన్న గడ్డం వంశీకృష్ణ పత్తి కొనుగోలు ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థులను ఎమ్మెల్సీగా గెలిపించాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.



**మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :-** భారతీయ జనతా పార్టీ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గెలిపించాలని పేర్కొన్నారు. శుక్రవారం 21 ఫిబ్రవరి మెదక్ జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ సన్నాక సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ మెదక్ భారతీయ జనతా పార్టీ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులైన అంజిరెడ్డి, కొమరయ్య,లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ వర్గంటి రామ్మోహన్ గౌడ్, పంజ విజయ్ కుమార్, వెలుముల సిద్ధి రాములు, చింతల శేఖర్, శంకర్ గౌడ్, చంద్రశేఖర్, మల్లేశం, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు దేశాభివృద్ధిలో భాగం కావాలి

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఫిబ్రవరి 21:జర్నలిస్టులో దేశ అభివృద్ధిలో భాగం కావాలని జర్నలిస్టులు ఎప్పుడు నిజాలే చెప్పాలని కేంద్ర హెూం సహాయం మంత్రి బండి సంజయ్ అన్నారు తెలంగాణ జర్నలిస్ట యూనియన్ 2025 డైరీ క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడినా ఆయన నిజాలు మాట్లాడిన జర్నలిస్టులను కెసిఆర్ ప్రభుత్వం నిర్బంధించి చిత్రహింసలు పెట్టిన సంగతి గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన జర్నలిస్టును అధికారంలోకి రాగనే సహకారంతో కేసీఆర్ మాట్లాడడం వల్లే కెసిఆర్ కు తగిన శాస్తి జరిగిందన్నారు.రేవంత్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు రావలసిన హక్కులను ప్రభుత్వం కల్పించాలని అన్నారు. భారతీయ జనతా పార్టీ జర్నలిస్టుల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉందన్నారు. జర్నలిస్టుల క్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు బిజెపి పాలిత ప్రాంతాల్లో చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులను ఎన్నికల్లో గెలిచే వరకే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని బిజెపి పార్టీ నాయకులు జర్నలిస్టులకు అండగా ఉండి జర్నలిస్టులకు రావలసిన హక్కులతోపాటు జర్నలిస్టుల శ్రేయస్ కొరకు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీనికి సవినయంగా స్పందించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జర్నలిస్టుల సంక్షేమం కొరకు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలిశెట్టి రమేష్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాబలం

22 ఫిబ్రవరి 2025 శనివారం


## ఉచితాలు మాట సరేగాని.. రుణ మాఫీ సంగతేంటి?

ఉచితాలతో సోమరితనం పెరుగుతుందని అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఉచితాలంటే ఏమిటి? రాయితీల మర్మం ఏమిటి? ఇదే ఇప్పుడు చర్చనీయాంశం. మరోవైపు రాష్ట్రంలో రాహుల్‌గాంధీ కులం ఏమిటి, మతం ఏమిటని బీజేపీ నాయ కులు ప్రశ్నించారు. వెలమలు ఎందరు? రెడ్లు ఎందరు? అన్న చర్చ మరొకరు ప్రారంభించారు. రాష్ట్రంలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఉచితాలకు, కులగుణనకు ఉన్న సంబంధం కూడా పరిశీలించాలి. ఎరువులు, పురుగుమందుల మీద ఇచ్చే సబ్సిడీలు రైతులకు పెట్టుబడి భారం తగ్గిస్తాయి. విద్యుత్తు, మంచినీరు, రేషన్ సరుకుల మీద ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పేద కుటుంబాల మీద భారం తగ్గిస్తాయి. వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లు వారి రోజువారీ ఆదాయానికి తోడవుతాయి. ఎంతోకొంత కొనుగోలు శక్తి పెంచుతాయి. కేంద్ర బడ్జెట్‌కు ముందురోజు ప్రవేశపెట్టిన ఆర్థికసర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయినందువల్ల సరుకుల అమ్మకాలు తగ్గాయని చెప్పింది. ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ధరలు పెరిగాయని, ఆహార సరుకుల ధరలు మరింత పెరిగాయని తేల్చింది. ఆర్థిక వ్యవస్థ మీద వీటి పర్యవసానాలు తీవ్రంగా ఉన్నాయని హెచ్చరించింది. రానున్న కాలంలో అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించే పన్నులు మన ఎగుమతులకు ఆటంకాలు కానున్నాయని కూడా చెప్పింది. ఇప్పటికే మన ప్రధాని అమెరికా పర్యటనలో, పన్నులు పెంచి తీరుతామని మోడీ ముఖం మీదనే చెప్పారు ట్రంప్. అంటే సరుకులు దేశంలో అమ్ముడుపోవు. విదేశాల్లో అమ్ముకునే అవకాశాలూ తగ్గిపోతాయి. ఇది రానున్న ప్రమాదం. గత ఐదేండ్లుగా నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మి కులకు నిజవేతనాలు పడిపోయాయని ఆర్థిక సర్వే రిపోర్టు స్పష్టం చేసింది. ఈ పరిస్థితుల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి ప్రజల కొనుగోలు శక్తి పెంచుతుంది. ధరల పెరుగుదలతో ప్రస్తుతం పేదల ఆదాయం తిండికే సరిపోతున్నది. పారిశ్రామిక సరుకులు కొనగల స్థితి లేదు. అందుకే పేదలకు ప్రభుత్వం ఏ రూపంలో ఆర్థిక సహాయం చేసినప్పటికీ అది బట్టలు కుట్టించుకోవడానికో, చెప్పులకో, టూత్ బ్రష్‌కో, టూత్ పేస్టుకో, ఆడపిల్లల బొట్టుబిళ్లలకో, పౌడర్ డబ్బాల కొనుగోళ్లకో ఉపయోగిస్తారు. ఇందుకు భిన్నంగా రాయితీల పేరుతో పాల కులు బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారు. ఫలితంగా వారి ఆస్తులు పెంచుకుంటున్నారే తప్ప పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించేవైపు వారి దృష్టి లేదు. ముఖేశ్ అంబానీ కొడుకు పెండ్లికి రూ.ఐదు వేల కోట్లు ఖర్చు చేశారు. పెండ్లికొడుకు ఉంగరం ఖర్చు 9.5కోట్లు. చేతి గడియారం విలువ 22కోట్లు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను ఇలాంటి దుబారా ఖర్చులకు వినియోగిస్తున్నారు. ఈ డబ్బును పెట్టుబడిగా వినియోగిస్తే ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు, ఉత్పత్తి పెంచవచ్చు. అది స్థూల జాతీయోత్పత్తిని పెంచుతుంది. గతంలో మోడీ ప్రభుత్వం పది శాతం కార్పొరేట్ పన్ను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వదులుకున్న ఆదాయం ఏటా రూ.ఒక లక్షా నలభైఐదు వేల కోట్లు. ఇది పెట్టుబడుల్లోకి రాలేదని, బడాబాబులు ఆస్తులు పెంచుకున్నారని తర్వాత తేలింది. రాయితీల పేరుతో వీరికిచ్చేవన్నీ ఉచితాలు కాదా? కార్మికులు కంపెనీల్లో, వ్యవసాయ కూలీలు భూమి మీద పని చేస్తారు. యజమానులు వీరికి తగిన వేతనం చెల్లించటంలేదు. ఫలితంగా వారి ఆదాయం తిండి ఖర్చుకే సరిపోవడంలేదు. వీరికి కనీసం నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని ఆదేశించడానికి పాలకులు సిద్ధంగా లేరు. ప్రభుత్వం సహాయం చేయవలసింది ఈ పేదలకు. కానీ యజమానులకే రాయితీలిస్తున్నది ప్రభుత్వం. సమాజంలో సరుకులు బడాబాబులు మాత్రమే కొంటే సరిపోదు. ప్రజలందరూ కొనుగోలు చేసినపుడే ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకుంటుంది. అంబానీ అయినా, అదానీ అయినా, కార్మికుడైనా, వ్యవసాయ కార్మికుడైనా ఒక మనిషి వాడేది ఒక సబ్బు, ఒక టూత్ పేస్టు, ఒక టూత్ బ్రష్. 143కోట్ల మంది ప్రజలకు ఆర్థిక సహాయం అందితే 143కోట్ల సబ్బులు, బ్రష్‌లు, పేస్టులు అమ్ముడవుతాయి. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఈమాత్రం సోయి లేని పాలకులు కష్టం చేసేవారికి ఇచ్చే సబ్సిడీలు, సహాయాలను ఉచితాల పేరుతో ఈసడించుకుంటూ లాభాలు పీల్చే జలగల్లాంటి బడాబాబులకు మాత్రం రాయితీలు గుప్పిస్తున్నారు. ఇలాంటి పరిస్థితిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వాడే ప్రతి మాటా, చేసే ప్రతి వ్యాఖ్య ఆచితూచి చేయటం అవసరం. న్యాయమూర్తులు చెప్పే మాటల ప్రభావం సమాజం మీద ఎక్కువగా ఉంటుంది. బాధ్యతారహిత పాలకులు న్యాయమూర్తుల వ్యాఖ్యలను దుర్వినియోగం చేస్తారు. కుటుంబ ఆదాయంలో విద్య, వైద్యం, ఇంటి కిరాయిలకే మూడొంతులు పోతున్నది. మిగిలిన పావు వంతు మాత్రం ఇతర కుటుంబ అవసరాలకు వెచ్చించవలసి వస్తున్నది. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందిస్తూ, అందరికీ ఇంటి సౌకర్యం, చవకగా ప్రయాణ సౌకర్యం, కనీస వేతనాలు, ఉపాధి అవకాశాలు, రైతులకు మద్దతు ధర కల్పించి సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థను అమలు జరిపితే ఎవరూ ఇన్నిరకాల సంక్షేమ పథకాలు కోరుకోరు. కానీ ప్రయివేటీకరణ పేరుతో ప్రభుత్వం వీటిని కార్పొరేట్ సంస్థలకు వదిలేసింది. దీని ఫలితమే పెరుగుతున్న ఆర్థిక అసమానతలు. కొనుగోలు చేసే ప్రతి సరుకు మీదా సాధారణ ప్రజలు పన్ను కడుతున్నారు. నిజానికి ప్రభుత్వానికి అందుతున్న పన్ను ఆదాయంలో అత్యధిక భాగం సాధారణ ప్రజలు చెల్లించేదే. పెట్టుబడిదారీ ఆర్థికవేత్తలు, ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌లు ఏది చెపితే అదే సిద్ధాంతం అవుతున్నది. బడాబాబులకు ఏది లాభం అనుకుంటే అదే వీరు చెపుతున్నారు. అవే పాలకుల విధానాలు అవుతున్నాయి. ఒకప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు, సహకార రంగం, సంక్షేమ రాజ్యం అన్న నినాదాలు ఇట్లా వచ్చినవే. నిజానికి సంక్షేమ పథకాల పేరుతో పెద్దఎత్తున ప్రభుత్వం ఖర్చు పెట్టాలని పెట్టుబడిదారీ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ చెప్పారు. అందుకే దీన్ని 'కీనిషియన్ సిద్ధాంతం' అంటారు. సంక్షేమ పథకాలు, నిరుద్యోగ భృతి, ఆహార సబ్సిడీ, ధరల స్థిరీకరణ తదితర పేర్లతో ప్రభుత్వం జోక్యం చేసుకుని పెద్ద ఎత్తున ఖర్చు చేయాలన్నాడు. ఆదాయాన్ని బట్టి పన్ను విధించాలన్నాడు. 70వ దశకంలో ప్రారంభమైన సంక్షేమ పథకాలన్నీ ఈ సిద్ధాంతం పర్యవసానమే. ప్రపంచబ్యాంకు, ఐఎమ్ఎఫ్‌ల ఏర్పాటుకు సహకరించిన ఆర్థికవేత్త కీన్స్. ఆ ప్రపంచబ్యాంకు విధానాలే ఇప్పుడు మన దేశాన్ని వెన్నాడుతున్న విషయాన్ని చూస్తున్నాం. బడాబాబుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వరంగం, సహకార రంగం స్థానంలో ఇప్పుడు ప్రయివేటీకరణ తెచ్చారు. సంక్షేమ రాజ్యం స్థానంలో మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అన్నారు. సంక్షేమ పథకాలను ఉచితాలని హేళన చేస్తున్నారు. వీటితో ప్రజల కొనుగోలుశక్తి తగ్గి ఆర్థిక వ్యవస్థలు చితికిపోయాయి. ప్రపంచంలో అనేక దేశాల్లో ప్రజల్లో అశాంతి ప్రబలింది. ఇప్పుడు ఈ బడాబాబుల సమర్థకులే ప్రపంచబ్యాంకు రూపంలో ప్రజల సంక్షేమం, సమ్మిళిత అభివృద్ధి పేరుతో సుద్దులు వల్లిస్తున్నారు. అంటే బడాబాబుల ప్రయోజనాల కోసం అవసరమైనపుడు సంక్షేమ పథకాలనీ, లేనప్పుడు ఉచితాలనీ మాట్లాడతారు. సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా నిజ వేతనాలు, ఉపాధి అవకాశాలు పడిపోయాయి. నిరుద్యోగం, ధరలు పెరిగాయి. ప్రజల్లో అసంతృప్తి విస్తరించింది. ఇది ప్రతిఘటన రూపం తీసుకోకుండా కులాల చుట్టూ, మతాల చుట్టూ ప్రజల భావోద్వేగాలు పెంచుతున్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీల్లోనే పేదరికం, నిరుద్యోగం అత్యధికం. దీనికితోడు తరతరాలుగా సమాజాన్ని కులవివక్ష పట్టి పీడిస్తున్నది. ఒకవైపు కులవ్యవస్థ, భూస్వామ్య సంబంధాలు, మరోవైపు పెట్టుబడిదారీ విధానం విస్తరణ ఫలితంగా ఆర్థిక, సామాజిక అసమానతలు వేగంగా పెరుగుతున్నాయి. అందుకే కులగణన సమస్య ముందుకొచ్చింది. కుల వ్యవస్థ కొనసాగించాలన్న ఆరెస్సెస్ విధానం ఫలితంగా మోడీ సర్కారు కులగణనకు నిరాకరిస్తున్నది. జనగణనతో పాటు కులగణన చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది. ఆ సమాచారం ఆధారంగా ఆర్థిక, సాంఘిక, సామాజిక అసమానతల నిర్మూలనకు అవసరమైన విధానాలు రూపొందించవచ్చు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కులగణనను కేవలం రిజర్వేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. రాహుల్‌గాంధీ కులం గురించి, మతం గురించి బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

## ఎల్ ఆర్ఎస్ పేరుతో రూ.50 వేల కోట్ల దోపిడీకి స్కెచ్

**ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని డబ్బులు వసూలు చేస్తారా?**

**ఇదిగో ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీ ఇదే....**

**బర్త్, డెత్ రెగ్యులరైజేషన్ స్కీంలను కూడా ప్రవేశపెడతారేమో....**

**కేంద్ర బడ్జెట్ పై దమ్ముంటే బహిరంగ చర్చకు రండి**

**మీకు చేతనైతే బీసీ రిజర్వేషన్లపై టెన్ జనపథ్ ఎదుట ధర్నా చేయండి**

**కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి**

**రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**ఉచితంగా ఎల్ ఆర్ఎస్ చేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ వీడియో విడుదల చేసిన సంజయ్**



**పెద్దపల్లి ప్రజాబలం ప్రతినిధి:** :లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) పేరుతో కాంగ్రెస్ నేతలు రూ.50 వేల కోట్ల దండుకునేందుకు స్కెచ్ వేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ పేరిట పైసలు ఎవరూ చెల్లించొద్దని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్ర ప్రజలకు ఉచితంగా భూములను క్రమబద్ధీకరిస్తామని గత ఎన్నికల్లో హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు డబ్బులు ఎందుకు దండుకోవాలనుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నేటి సీఎం, నాటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కలు మాట్లాడిన మాటల వీడియో క్లిప్పింగ్స్ ను బండి సంజయ్ మీడియాకు విడుదల చేశారు. ఇచ్చిన మాట మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందేనని, లేనిపక్షంలో ప్రభుత్వ మెడలు వంచుతామని హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రానికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక నేతలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇతర నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏమన్నారంటే...

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను, ఉద్యోగులను, ఉపాధ్యాయులను నిండా ముంచింది. ఇచ్చిన హామీలేవీ అమలు చేయలేదు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ వంటి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని మాట తప్పారు? 25 వేల ఉద్యోగాలకు నోటిఫికేన్ ఇచ్చి .. వాటిలో ఇప్పటి వరకు ఒక్కటి కూడా భర్తీ చేయలేదు. నియామకాల భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో కొనసాగుతోంది. కానీ ఏకంగా 55 వేల పోస్టులను భర్తీ చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. ఈ పోస్టులన్నీ గత ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల ఫలితమే.

యువతకు నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాట తప్పారు. 14 నెలల పాలనలో ఒక్కో నిరుద్యోగికి 56 వేల రూపాయలు కాంగ్రెస్ బాకీ పడింది. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లినీచకపోవడంతో 7,500 కోట్ల బకాయిలు పేరుకు పోయినయ్. దీనివల్ల విద్యాసంస్థల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొంది. 15 శాతం కమీషన్ ఇస్తేనే ఫీజు రీయంబర్స్ మెంట్ బిల్లులు చెల్లిస్తామని కొందరు మంత్రులు చెబుతున్నారట. ఇంతకంటే దుర్మార్గం ఇంకేమైనా ఉందా?

ఉద్యోగ, ఉపాధ్యాయులు తొలి పీఆర్సీ జాప్యంవల్ల 21 నెలల పాటు నష్టపోయారు. ఇప్పుడు రెండో పీఆర్సీని నేటికీ అమలు చేయకపోవడంవల్ల 20 నెలలుగా నష్టం జరుగుతూనే ఉన్నా కాంగ్రెస్ పట్టించుకోవడం లేదు. 317 జీవో తెచ్చి కేసీఆర్ ప్రభుత్వం చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే ఈ జీవోను సవరించి న్యాయం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో అమలు చేసి చర్యలు తీసుకోలేదు. 5 డీఏలు పెండింగ్ లో పెట్టింది. సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్ మెంట్ చేసుకునే అవకాశం లేదు. ఆఖరికి జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇవ్వడం లేదు.

పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డది. గత ఏడాది(2024లో) 8 వేల మంది ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారు. ఈ ఏడాది మరో 10 వేల మంది రిటైర్డ్ కాబోతున్నరు. వీళ్ల రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ చెల్లించాలంటే 11 వేల కోట్ల రూపాయలు కావాలే... ఇప్పటి వరకు ఒక్కరికి కూడా బెన్ ఫిట్స్ ఇయ్యలే..

ఆశ్చర్యమేందంటే ఉద్యోగులకు రెగ్యులర్ గా చెల్లించాల్సిన వివిధ రకాల బిల్లుల పైసలమీద కూడా కాంగ్రెసోళ్లు సీలింగ్ (పరిమితి) పెట్టిర్రు. నెలకు వెయ్యి కోట్లదాకా చెల్లించాల్సి ఉండగా... 300 కోట్ల కంటే ఎక్కువ రిలీజ్ చేయొద్దని ఆదేశాలిచ్చింది. ఇదేందని అడిగితే పైసల్లేవని అంటున్నరు...నెలల తరబడి ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ బిల్లుల కోసం, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ కోసం, జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్ము కోసం ఆర్థిక మంత్రి పేషీ చుట్టూ.. ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నరు. ఆ పైసలు రాక బిడ్డల పెళ్లిళ్లను వాయిదా వేసుకుంటున్నరు. కుటుంబాలు గడవక, చేయిచాచి అప్పులు అడగలేక లోలోన కుమిలి కుమిలిపోయి గుండె ఆగి చనిపోతున్నరు. హెల్త్ కార్డులు కూడా సక్కగ పనిచేయట్లే. మెడికల్ బిల్లులు ఇయ్యకుండా సతాయించే.

విద్యా వ్యవస్థ పరిస్థితి ఘోరం. బడ్జెట్ లో 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. మొన్నటి బడ్జెట్ లో సగం కూడా (7 శాతమే) నిధులు కేటాయించలే. కేటాయించిన బడ్జెట్ లోనూ కోతలే కన్పిస్తున్నయ్. స్కూళ్లు, కాలేజీల్లో సరైన సౌకర్యాల్లేవ్. రెగ్యులర్ హెడ్మాస్టర్లు లేరు. మండలాల్లో రెగ్యులర్ ఎంఈవోలే లేరు. సగానికిపైగా జిల్లాల్లో ఇంకా ఇంఛార్జీ డీఈవోల పాలనే కొనసాగుతోంది. స్కూళ్లలో చాక్ పీసులకు కూడా పైసల్లేవ్. స్కావెంజర్లు లేరు.

పట్ట భద్రుల, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన బీజేపీ చేసిన పోరాటాలను, త్యాగాలు చేసింది బీజేపీ మాత్రమే. జీతాల కోసం కొట్లాడి ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసినం. బదిలీలు, ప్రమోషన్ల కోసం లాఠీదెబ్బలు తిని సాధించినం. 317 జీవోపై యుద్దం చేసి జైలుకు వెళ్లినం. గ్రూప్1 పేపర్ లీకేజీపై కొట్లాడితే హిందీ పేపర్ లీకేజీ అంటూ దొంగ కేసు పెడితే జైలుకు పోయినా భయపడలే. జిల్లాల్లో నిరుద్యోగ మార్చ్ చేసినం.

కుల గణన అంతా తప్పుల తడక. బీసీ జనాభాను తగ్గించే కుట్ర జరుగుతోంది. బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెబుతూ అందులో 10 శాతం ముస్లింలకు ఇస్తే... ఇక మిగిలేది 32 శాతమే. ముస్లిం రిజర్వేషన్లకు మేం బరాబర్ వ్యతిరేకం. ముస్లింలను కలిపి బీసీ బిల్లు పంపితే కేంద్రం నుండి మళ్లీ వెనక్కు పంపి తీరుతాం. ముస్లింలను తీసేసి 42 శాతం బిల్లు పంపితేనే కేంద్రాన్ని ఒప్పిస్తాం... బీసీ రిజర్వేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసినందుకు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో టెన్ జనపథ్, ఏఐసీసీ కార్యాలయం వద్ద, హైదరాబాద్ లో గాంధీ భవన్ వద్ద ధర్నా చేయాలి.

మేం వాస్తవాలు మాట్లాడుతుంటే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే కేంద్ర బడ్జెట్, రాష్ట్ర బడ్జెట్ పై బహిరంగ చర్చకు రావాలి. ఈ బడ్జెట్ లో రాష్ట్రానికి 1.08 లక్షల కోట్లు ఇచ్చినం. లెక్కా పైసలతో సహా వివరించేందుకు నేనే వస్తా.... మీ బడ్జెట్ లో చేసిన మోసాలను కూడా వివరిస్తా... మీరూ రండి. ఎవరేం చేశారో ప్రజల ముందుంచుదాం. గతేడాది రాష్ట్ర బడ్జెట్ లో ఇండ్ల నిర్మాణం కోసం కేటాయించిన 7 వేల కోట్ల సంగతి కూడా తేలుద్దాం.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ ఆర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) పేరుతో రూ.50 వేల కోట్లు దండుకునేందుకు సిద్ధమైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్, సీతక్క తదితరులు చెప్పిందేమిటి? చేస్తున్నదేమిటి? "ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా చేస్తాం. పైసలు తీసుకోం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేస్తాం... బీఆర్ఎస్ చేస్తానంటే చేయించుకోకండి"అని మీరు చెప్పింది నిజం కాదా? ఇదిగో ఆధారాలు..(వీడియో క్లిప్ ను విడుదల చేశారు). ఆనాడు రేవంత్ రెడ్డి ఏమన్నడు.. బీఆర్ఎస్ పోయింది...ఎల్ ఆర్ఎస్ వచ్చింది. రేపు ఎంఆర్ఎస్ (మ్యారేజ్ రెగ్యుల రైజేషన్ స్కీం) ను కూడా కేసీఆర్ తెస్తడని అనలేదా? మరి మీరు చేస్తుందేమిటి? ఎల్ఆర్ఎస్ తో పైసలు దండుకోవాలను కుంటున్నారా? ఆ పైసలు చాలవని రేపు మనిషి పుట్టినా, చచ్చినా కూడా పైసలు కట్టాలని డీఆర్ఎస్ (డెత్ రెగ్యుల రైజేషన్ స్కీం) బీఆర్ఎస్(బర్త్ రెగ్యులరైజేషన్ స్కీం) తెస్తారా? ఏంది? తెచ్చినా తెస్తారు...

అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయబోయే పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ వేడుకుంటున్నా... కాంగ్రెస్ నమ్మక ద్రోహానికి, బీజేపీ పోరాటాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. నయవంచనకు... ధర్మ రక్షణకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. ఈ ఎన్నికల్లో తీర్పు కోసం యావత్ రాష్ట్రం ఎదురు చూస్తోంది. మీతోపాటు సామాన్య ప్రజలు కూడా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. బీజేపీ బలపర్చిన అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని

## భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం

**-కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం**

**-జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సీఎండీ ఎన్.బలరామ్**




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్, ఫిబ్రవరి 21:** సింగరేణి భవన్, ఫిబ్రవరి 21, 2025బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని,

ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత " నెట్ జీరో " దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాల) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం

ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే

ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల వ్యవస్థాపకుడు

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 – ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలుపేరు ‘మొహియుద్దీన్ అహ్మద్’, ‘అబుల్ కలాం’ అనేది బిరుదు, ‘ఆజాద్’ కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (అఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన ‘ఇండియా విన్స్ ఫ్రీడమ్‘ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్‌కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవవాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ‘ అల్ హిలాల్’ వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను “అల్ బలఘ్” ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును “జాతీయ విద్యా దినోత్సవం”గా నిర్ణయించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశారు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే “ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు“ అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు. ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటిల సామర్థ్యాన్ని నమ్ముతారు. “ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు” అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు. గాంధీజీ ఆయనను “భారత ప్లాటో” అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

## నేటి తరానికి ఆదర్శం కొండా వెంకటప్పయ్య వ్యక్తిత్వం

ఆయన విలువలతో కూడిన నిబద్ధ త కలిగిన రాజకీయ నాయకుడు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ముకొన్న దయా హృదయుడు. స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమానికి ఆద్యుడు, దేశభక్త బిరుదాంకి తుడు. ఆయనే నిస్వార్తానికి నిలు వెత్తు రూపం కొండా వెంకటప్పయ్య. దృఢ సంకల్పం, నిర్మలమైన ప్రవర్తన, అసమాన ధైర్యం, నిశ్చల మైన దీక్షా దక్షత, అరమరకలేని అమాయకత్వం, నిరాడంబర వ్యక్తిత్వం కలగలిపినదే కొండా వెంకటప్పయ్య జీవితం. శ్రోత్రియ కుటుంబంలో జన్మించినా, సనాతన సాంప్రదాయాల పరిధిని అతిక్రమిం చిన భిన్న మనస్తత్వం ఆయనది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం నెరపిన నాయక త్వం ఆయనది. కృష్ణా పత్రికను స్థాపించి తెల్లదొరలపై అక్షర అస్త్ర శస్త్రాలను సంధించిన అక్షర యో ధుడు. గాంధీకే దేశ రాజకీయాల లోకి రాక ముందే ఆంగ్లేయులకు వ్యతిరేకంగా న్యాయవాద వృత్తిని విడనాడి న త్యాగధనుడు. స్వాతంత్ర్యం వచ్చిన నాలుగు నెలలలో, 1947 డిసెంబరులో కొండా వెంకటప్ప య్య ...స్వాతం త్ర్యం తరువాత పెచ్చుపెరిగిన అవినీతి గురించి మహాత్మా గాంధీకి వ్రాసిన లేఖను బట్టి ఆయన తపన అర్థం అవుతుంది. “మనం మన స్ఫూర్తిగా కోరుకొన్న స్వరాజ్యం అనే ఒకే ఒక లక్ష్యం ప్రజలను మీ వెంట నడిపించింది. ఇప్పుడు ఆ గమ్యం చేరుకోగానే ఈ స్వాతంత్ర్య యోధులలో నీతి నియమాలు అంతరించి పోయాయి. రోజురోజు కూ పరిస్థితి దిగజారి పోతోంది. ప్రజలు కాంగ్రెసును దూషిస్తున్నారు. బ్రిటిషు రాజ్యమే మేలంటున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంలో కాంగ్రెసు అవినీతికి ఆలవాలమై పోతున్నది. వారిని అదుపు చేయాల్సిన పోలీసు వ్యవస్థ కాంగ్రెసువారి కట్టడి లో ఉండి పోయింది. పైసా ఆదాయం లేని వారు ఇప్పుడు మహా రాజుల లాగా పెద్దపెద్ద కార్లలో తిరుగు తున్నారు. కాంగ్రెసు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తరచూ జోక్యం చేసుకోవడం వలన జిల్లా కలెక్టరులూ, రెవిన్యూ అధికారులూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిం చ లేక పోతున్నారు. ఈ పైరవీ కారుల ప్రభావం దుష్ప్రచారం, భయంతో నిజాయితీగల వారు తమ పదవులలో ఉండే పరిస్థితి లేదు.” విదేశీ పాలకుల దాస్య శృంఖలాల నుండి విముక్తి కలిగి, స్వతంత్ర భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న అనంతరం కేవలం , నాలుగు మాసాలకే 1947 డిసెం బర్‌లో కాంగ్రెస్ నేతల స్వార్థ చింతన గురించి గాంధీజీకి రాసిన లేఖలోని వ్యథా భరిత హృదయంలో నుండి వచ్చిన బాధతో నిండిన వాక్యాలివి. దీన్ని బట్టి ఆయన నీతి నిజాయితీ, నిబద్ధత, నిస్వార్థ భావన గురించి స్పష్టం అవుతుంది. కొండా వెంకటప్పయ్య (ఫిబ్రవరి 22, 1866 – ఆగష్టు 15, 1949) 1866, ఫిబ్రవరి 22 న పాత గుంటూరులో జన్మించాడు. ప్రాథమిక విద్య గుంటూరు మిషన్ స్కూలులో, ఉన్నత విద్య మద్రాసు క్రైస్తవ కళాశాలలో పూర్తిచేసి తరువాత బి.ఎల్. పట్టా పొంది, బందరులో న్యాయ వాద వృత్తిని చేపట్టాడు. ఇరవయ్యో శతాబ్ది ఆరంభంలో, జాతిని చైతన్య వంతం చేయడానికి వెంకటప్పయ్య 1902లో వాసు నారాయణరావుతో కలసి కృష్ణా పత్రిక ప్రచురణను ప్రారంభించాడు. 1905 వరకు ఆయనే ఆ పత్రికను నడిపి, గుంటూరులో స్థిరపడగానే దాని సంపాదకత్వ బాధ్యతలను ముట్నూరు కృష్ణారావుకు అప్పగిం చాడు. న్యాయవాద వృత్తిలో వెంక టప్పయ్య ధనార్జన గురించి ఆయ న పట్టించుకోనే లేదు. దాన, ధర్మాల కోసం సొంత ఆస్తినే అమ్ము కొన్నాడు. 1912 మే నెలలో కృష్ణా గుంటూరు జిల్లా రాజకీయ మహా సభ నిడద వోలులో జరిగింది. ఆ సభలోనే కొండా వెంకటప్పయ్య సలహాపై ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు యువకులు 11 తెలుగు జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విషయంలో మంతనా లు జరిపారు. 1913లో అదే స్థాయి లో మహాసభ బాపట్లలో జరిగింది. కొండా వెంకటప్పయ్య సలహా మేరకు మొదటి ఆంధ్ర మహాసభ (ఆంధ్ర) బి.ఎస్.శర్మ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్త ప్రచారం కోసం ఏర్పడిన బృందంలో కొండా వెంకట ప్పయ్యదే ప్రధాన పాత్ర. నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభకు ఆయనే అధ్యక్షుడిగా ఉండి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నిర్దిష్ట కార్యక్రమం రూపొందించాడు. 1917లో రాజ్యాంగ సంస్కరణల విషయమై పరిశీలనలు జరపడానికి మాంటేగ్ – చమ్స్?ఫర్డ్ ప్రతినిధి వర్గాన్ని ప్రభుత్వం నియమించింది. సదరు ప్రతినిధి వర్గం మద్రాసుకు వచ్చిన. సందర్భంలో భాషా ప్రాతిపదికన రాష్ట్రాల విభజన అవసరాన్ని. నొక్కి చెప్పిన ఆంధ్ర ప్రతినిధులలో కొండా వెంకటప్పయ్య ముఖ్యుడు. 1918లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీ ఏర్పడింది. రాష్ట్ర సాధనలో ఇది తొలివిజయం కాగా, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి తొలి కార్య దర్శి వెంకటప్పయ్యే. ఆ రోజుల్లో కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లా లు కలసిన నియోజక వర్గం నుంచి పోటీ చేసి కొండా వెంకటప్పయ్య మద్రాసు కౌన్సిలుకు ఎన్నిక య్యాడు. సహాయ నిరాకరణో ద్యమం కొనసాగించడానికి వీలుగా కాంగ్రెసు పార్టీ తన సభ్యుల రాజీనామా కోరగానే కొండా శాసన సభ సభ్యత్వానికి రాజీనామా చేశాడు. తర్వాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడై భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడయ్యాడు. 1921 మార్చి 31, ఏప్రిల్ 1 తేదీలలో అఖిల భారత కాంగ్రెస్ మహాసభలు బెజవాడలో జరిగగా, మహాత్ముని ఆంధ్ర పర్యటన వెంకటప్పయ్య ఆధ్వర్యంలోనే జరిగింది. వేలాది రూపాయల విరాళాలుగా స్వీకరించి స్వరాజ్య నిధికి సమర్పించాడు. పెదనంది పాడు పన్నుల నిరాకరణోద్యంలో పాల్గొన్నందుకు ఆయన మొదటి సారి జైలు శిక్ష అనుభవించాడు.

1923లో కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన దేశబంధు చిత్తరంజన్ దాస్ రాజీనామా వల్ల వెంకటప్ప య్యను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. దుగ్గి రాల గోపాలకృష్ణయ్య అఖిల భారత కాంగ్రెస్ కార్యదర్శి అయ్యా డు. గాంధీజీ తలపెట్టిన ప్రతి ఉద్యమానికి ఆంధ్రలో కొండా వెంక టప్పయ్యే ఆ రోజుల్లో నాయకత్వం వహించేవాడు. ఆంధ్ర ఖద్దరుకు యావద్దేశ ప్రచారం లభించడానికి కొండా వెంకటప్పయ్య కృషి ప్రధాన మైనది. 1933లో మహాత్ముడు ఆంధ్రలో హరిజన యాత్ర చేపట్టి, అనేక గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం చేయించాడు. భార్య మృత్యు ఒడిలో ఉన్నప్పటికీ కొండా వెంకటప్పయ్య హరిజన సేవలో నిమగ్నుడై తిరుగుతున్నాడని మహాత్మాగాంధీచేత కొనియాడ బడినాడు. 1929లో సైమన్ కమిషన్ రాక సందర్భంలో, 1930లో ఉప్పు సత్యాగ్రహంలో, 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు కొండా వెంకట ప్పయ్య జైలు శిక్షలు అనుభవిం చాడు. 1937లో జరిగిన ఎన్నికల్లో అతను మద్రాసు శాసన సభకు ఎన్నికయ్యాడు. భాషా ప్రాతిపదికన మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర, తమిళ, కర్ణాటక, కేరళ రాష్ట్రాలుగా విభజిం చాలని కొండా వెంకటప్పయ్య శాసన సభలో ప్రవేశ పెట్టిన తీర్మా నం ఏకగ్రీవంగా నెగ్గింది. ఆంధ్ర రాష్ట్ర ఉద్యమంలో 1920 నుండి 1949లో మరణించే వరకు ఆంధ్ర దేశమే తానుగా వ్యవహరించి ఆంధ్రుల అభిమానానికి పాత్రుడైన గొప్ప వ్యక్తి వెంకటప్పయ్య. ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సభకు కూడా అధ్యక్షుడిగా పని చేశాడు. అఖిల భారత చరఖా సంఘానికి జీవిత కాలం సభ్యుడిగా ఉన్నాడు. గ్రంథాలయోద్యమానికి తోడ్పడ్డాడు. దేశ, రాష్ట్ర రాజకీయాలలో, కాంగ్రెస్ పార్టీ లో తమకంటూ ప్రత్యేక స్థానం ఉన్న కొండా, స్వార్థ రాజకీయ నాయకుల మూలంగా తన ప్రతిభకు, త్యాగానికి సముచిత స్థానం పొందలేక పోయాడు. కొండా వెంకటప్పయ్య 1949 ఆగష్టు 15 న దేశ స్వాతంత్ర్య దినాన లోకాన్ని ఈ వదిలి వెళ్లాడు. ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం కావాలి.

# బుర్రకథా పితామహుడు నాజర్

ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథకు కొత్త జీవం పోసి, మెరుగులు దిద్ది, ప్రత్యేక ఆహార్యంతో తగిన హావ భావలతో ఎన్నో ప్రదర్శనలిచ్చి బుర్రకథా ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించిన బుర్రకథా పితామహుడు నాజర్, నటుడు, ప్రజారచయిత, గాయకుడు. “ ఈ గండపెండేరాలూ, ఊరేగింపులూ, సన్మానాలూ, పద్మశ్రీలూ అన్నీ కలిపి, నాకు జనం వేసే ఒక్క ఈలతో సాటి కాదు” అని తన కళను ప్రజా ప్రయోజనానికే అంకితం చేసిన ప్రజా కళాకారుడు. అంగాంగ విన్యాసాల ద్వారా ఆటపాట ద్వారా జాతిని మేల్కొలిపి ఉత్తేజపరిచిన గొప్ప ప్రతిభాశాలి షేక్ నాజర్. నాజర్ ప్రతిభకు ముగ్ధుడైన సినీ సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు సినీరంగంలో స్థిరపడమని కోరినా, ఆ లోకం తన లోకం కాదని సవినయంగా చెప్పి, జనపదమే తన పథమని బుర్రకథలు చెప్పుకుంటూ జనంతో మమేకమై, జీవితాంతం ప్రజా కళాకారుడిగా కొనసాగిన ప్రజా గాయకుడు నాజర్.బుర్రకథా పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ (ఫిబ్రవరి 5, 1920 – ఫిబ్రవరి 22, 1997) బుర్రకథా కళాకారుడు, నటుడు, ప్రజా రచయిత, గాయకుడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో ఓ పేద దూదేకులముస్లిం కుటుంబంలో 1920, ఫిబ్రవరి 5 వ తేదీన షేక్ మస్తాన్, బీబాబీలకు దంపతులకు జన్మించారు. నాజరు పూర్తి పేరు “షేక్ నాజరు వలి”. మహ్మదీయ సభ పేరిట నాటకా లాడి మంచిపేరు గడించారు. ఆయన కృష్ణలీలలో దేవకి, శ్రీ కృష్ణ తులాభారంలో రుక్మిణి, భక్త రామదాసులో ఛాందిని వంటి ఆడవేషాలు వేసి మెప్పించారు. పాదుకా పట్టాభిషేకంలో కైకేయి, ఖిల్జీ రాజ్యపతనంలో కమలారాణి పాత్రలు పోషించారు. పాఠశాల స్థాయిలో “ద్రోణ” పాత్రకు జీవం పోశారు. ఆర్యమత సిద్ధాంతం నచ్చి మాంసాహారం మానేశారు. నాస్తికుడయ్యారు. తెనాలిలోని “బాలరత్న నాటక సమాజం”లో ప్రారంభమైన నాజర్ కథాకథన ప్రస్థానం నాలుగు దశాబ్దాలు సాగింది. కమ్యూనిస్టు పార్టీలోచేరి ప్రజానాట్య మండలి వేదిక ద్వారా పార్టీ సిద్ధాంతాలను కార్యక్రమాలను బుర్రకథల ద్వారా ప్రచారం చేశారు. వీరిని 1940వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ నెల జీతం మీద కథలు చెప్పించి పల్లెలలో తమ పార్టీ ప్రచారానికి ఉపయోగించు కున్నది. పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, ప్రహ్లాద, క్రీస్తు, బెంగాల్ కరువు మొదలగు ఇతివృత్తాలలో నమకాలీన రాజకీయాలు జోడించి బుర్రకథలు రూపొందించారు. పద్మశ్రీ నాజర్ జీవిత చరిత్రను అంగడాల వెంకట రమణమూర్తి... పింజారీ అనే పుస్తకంగా ప్రచురించాడు. కొంతకాలం విరసం సభ్యులుగా ఉన్నారు. అగ్గిరాముడు, బలేబావ, నిలువు దోపిడీ, పెత్తందార్లు, పుట్టిల్లు, మనుషులంతా ఒక్కటే – సినిమాల్లో నాజర్ బుర్రకథలు కన్పిస్తాయి. పూల రంగడు సినిమాలో “అక్కినేని”కి నేర్పించారు. చాలా మందికి ఈ గాంధర్వ విద్య నేర్పారు. ఆయన గళ గాంభీర్యాన్ని, మాధుర్యాన్ని గమనించి, “ఆసామీ” నాటకాన్ని రచించారు. ఆంధ్రనాటక కళాపరిషత్తు పోటీల్లో ఆసామీ నాటకం ప్రథమ బహుమతి పొందింది. నాజర్ ఏడుసార్లు జైలు జీవితాన్ని అనుభవించారు. ఆంధ్రనాటక అకాడమీ 1981లో “ఉత్తమ కళాకారుడు” అవార్డుతో సత్కరించింది. 1986 లో భారత ప్రభుత్వం “పద్మశ్రీ” బిరుదుతో నాజరును సత్కరించింది. రంగస్థల మహానటుడు బళ్లారి రాఘవా చార్యులు, నాజరు బుర్రకథ విని అమితానందంతో బళ్లారికి ఆహ్వానించడం, మద్రాసులో ప్రదర్శన చూచిన గోవిందరాజుల సుబ్బారావు నాజరుని అభినందిస్తూ కౌగిలించు కోవడం, ప్రముఖ పాత్రికేయుడు కె. అబ్బాస్ నాజరును “ఆంధ్ర అమరషేక్” అని అభివర్ణించడం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నాజరు ప్రజా భాషకు ముగ్ధుడై “నా బిడ్డడు ఎంత ఎదిగిపోయాడో” అని ఆలింగనం చేసుకోవడం, నాజరు లోని కళా ప్రతిభకు తిరుగులేని నిదర్శనాలు. “నాటకాల్లో బుర్రకథ బ్రహ్మ నాజర్ దగ్గర శిక్షణ తీసుకోవటం నా నట జీవితానికి పట్టం కట్టింది” అని ప్రముఖ నటి జమున వ్యాఖ్యానించారు. గుంటూరుకు ఎన్‌టిఆర్ వచ్చినప్పుడు “నేను మీ అభిమానిని” అని నాజర్ చెపితే... “నేను మీ ఫాన్‌ను” అని ఎన్‌టిఆర్ చెప్పి అందరినీ ఆనంద పరిచారు. “హరికథకు ఆదిభట్ల ఎలాంటివాడో బుర్రకథకు నాజర్ అలాంటివాడు” అని ముదిగొండ శివప్రసాద్ తదితర ప్రముఖుల అభిప్రాయాలు ఉంటే నాజర్ గొప్పతనం స్పష్టం అవుతున్నది. కటిక పేదరికాన్ని మరణించే వరకు అనుభవించిన నాజర్ 1997, ఫిబ్రవరి 22 న అంగలూరులో మరణించారు.

## పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ

రాజమండ్రి, ఫిబ్రవరి 21, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయవస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.

## ఖచ్చితంగా ఐదేళ్లుంటాం

**ప్రజాబలం ప్రతినిధి:**కరీంనగర్ లో మంత్రి శ్రీధర్బాబు హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పటిష్టంగా ఉంది...ఐదేళ్ళు ఢోకా లేదు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా, నాయకులు ఐక్యంగా ఉన్నారు. గ్రాఫ్ తగ్గిందని, లుకలుకలు ఉన్నాయని విపక్షాలు భ్రమలో ఉన్నాయి. బిఅర్ఎస్ ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజేపి కి సపోర్ట్ చేస్తుంది. కాంగ్రెస్ కు ప్రధాన ప్రతిపక్షం బిఅర్ఎస్.. మేము బిఅర్ఎస్ తో ఎలా నడుస్తాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు లోపాలు ఖచ్చితంగా ఎత్తిచూపుతాం. బిఅర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాకి ఏమి కాదు. గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని పకడ్బందీగా బయటికి తీస్తున్నాం. హత్య రాజకీయాలని ఉపేక్షించం... భూపాలపల్లి జిల్లాలో హత్యపై ప్రభుత్వం కచ్చితంగా విచారణ జరుపుతుంది. దోషులను చట్టపరంగా శిక్షిస్తుందని అన్నారు.

## లారీ, టెంపో ఢీ..డ్రైవర్ దుర్మరణం

అన్నమయ్య జిల్లా, కురుబలకోట మండలం, అంగళ్ళు బైపాస్ రోడ్డులోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై శు క్రవారం ఉదయం 6 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదనపల్లె టమోటా మార్కెట్లో టమోటాలు అన్లోడ్ చేసి, ములకలచెరువుకు వైపు వెళుతుండగా, కదిరి వైపు నుంచి వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో టెంపులో ఉన్న డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

విజయవాడ ఫిబ్రవరి 21, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు తివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా ఇది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.

# ఈ చెట్టు 33 లక్షలట...

రాజమండ్రి, ఫిబ్రవరి 21, దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్ధతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్లు ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును "సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట..

సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మళ్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మలిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

# లేని పోని ప్రయత్నాల్లో టీడీపీ

కాకినాడ, ఫిబ్రవరి 21, అధికారం అనేది ఒక మత్తు లాంటిది. అందులోనూ రాజకీయాల్లో ఒక్కసారి ఆ మత్తు తలకెక్కితే ఎలాంటి పనైనా చేయిస్తుంది అంటారు తలపండిన పొలిటీషియన్లు. ఇప్పుడు తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొడవలు ఎన్నిక విషయంలో కూటమి అదే తప్పు చేస్తుందా అన్న అభిప్రాయం చాలా మందిలో కలుగుతుంది.తుని మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి. వాటిలో ఒక సభ్యుడు మృతి చెందగా ఇంకా 29 కౌన్సిలర్లు ఉంటే అవన్నీ వైసీపీకి చెందినవే. వారిలో ఇటీవల 10 మంది టీడీపీలోకి జంప్ చేశారు. మిగిలిన వారిలో 18 మందిని మున్సిపల్ ఛైర్మన్ సుధారాణితో సహా క్యాంపులో ఉంచారు వైసీపీ నేతలు. లేకుంటే వారిని అధికార పార్టీ తమ వైపు లాగేస్తారనేది వారి భయం. తిరుపతిలో జరిగింది అదే. ఇప్పుడు అదే వ్యూహంతో పదేపదే తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా నాలుగోసారి కూడా అదే జరిగింది. ఎన్నిక జరపాలంటే కనీసం 14 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ ఆసంఖ్య ఎప్పుడు 10 దాటడం లేదు. వారు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి జంపు చేసిన వారే. మరోవైపు తమకు అన్యాయం జరుగుతుందంటూ వైసిపి కీలక నేతలైన ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, కన్నబాబు, దాడిశెట్టి రాజా, ముద్రగడ పద్మ నాభం లాంటివారు పిలుపునిచ్చిన చలో తుని కూడా ఆగిపోయింది. దీంతో తుని పరిసర ప్రాంతాల్లో మంగళవారం అంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం జనాల్లో ఇదే టాపిక్ పై చర్చ మొదలైంది. ఆల్మోస్ట్ రాష్ట్రంలో ఏకపక్షంగా అధికారంలో ఉంది కూటమి. మరో ఒకటి రెండేళ్లలో మున్సిపాలిటీలు వాళ్ళ వశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మాత్రం దానికి అనవసరమైన ఇగోలకి టిడిపి వెళ్తుందా అన్న చర్చే సోషల్ మీడియాలో ఎక్కువగా జరుగుతోంది. ఈ నెపాన్ని తునిలో దశాబ్దాలపాటు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన యనమల రామకృష్ణుడుపై పెడుతున్నారు. 2024 ఎన్నికల ప్రచారాన్ని గుర్తు చేసుకుంటే వైసీపీ అధినేత నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్లోగన్ కళ్ళ ముందు కదలాడుతుంది. "వైనాట్ 175" అంటూ చేసిన హడావుడి మామూలుది కాదు. అసెంబ్లీలోని మొత్తం సీట్లు తమకే రావాలన్నది ఆయన స్లోగన్. అంటే అసలు సభలో ప్రతిపక్షమే ఉండొద్దా అని అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయ్. దాన్ని అహంకారంగా ప్రచారం చేసిన అప్పటి ప్రత్యర్థులు ఇప్పుడు తాము కూడా అదే బాటలో ఉండడాన్ని ప్రజాస్వామ్యవాదులు తప్పు పడుతున్నారు. రాజకీయాల్లో అనవసరమైన ఇగోలతో వివాదాలు సృష్టించడం వల్ల అవతల పార్టీకి ప్రజల్లో సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందనేది ఎనలిస్ట్ల అభిప్రాయం. దానికి గడచిన ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని వారు అంటున్నారు.

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

ముంబై, ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్) టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అ?కుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమొబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది.

# వైసీపీకి సేనాని సెగ...

## పవన్ పై కామెంట్స్ కు దూరం

విజయవాడ, ఫిబ్రవరి 21, ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు. జగన్‌తో సహా ఆయన మౌత్ పీస్‌లుగా ఉన్న నేతలంతా..సేనానిని గట్టిగా అటాక్ చేసేవారు. పవన్ రెండు పెళ్లిళ్లు చేసుకున్నారని..చంద్రబాబుకు దత్తపుత్రుడని విమర్శించేవారు. అలా పవన్‌ను ఒంటరిని చేయడం లేదా పవన్ రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తే చాలు తనదే అధికారమనే భావనలో ఉండేవారట వైసీపీ లీడర్లు.అందుకే అప్పుడు ఎక్కడికి వెళ్లినా పవన్‌పై పర్సనల్ అటాకింగ్ చేసేవారని అంటున్నారు. వైసీపీ సోషల్ మీడియాలో కూడా జనసేనానినే టార్గెట్ చేసేవారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత సేనాని సెగ ఏంటో తెలిసి వచ్చిందంటున్నారు. పవన్‌పై ఎక్కుపెట్టిన బాణాలు మిస్ ఫైర్ అయ్యాయనే అభిప్రాయానికి వచ్చారట.అందుకే ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌పై విమర్శలు తగ్గించి, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌నే టార్గెట్ చేస్తున్నారని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో పవన్‌ను ఎక్కువగా టార్గెట్ చేయడం వల్లే తమకు తీవ్ర నష్టం జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుందట. ఆ కారణంగానే జగన్ తన స్వరాన్ని సవరించారన్న టాక్ వినిపిస్తోంది.పవన్, చంద్రబాబును విడదీసి పాలిటిక్స్ ప్లే చేయాలనుకున్నారట. కానీ వైసీపీ ఎత్తులు తలకిందులు అవ్వడమే కాకుండా పవన్, చంద్రబాబు మధ్య బంధం మరింత బలపడింది. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలి తాను మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో స్కెచ్ అనుకునేవారట. అందుకే చంద్రబాబు కన్నా ఎక్కువగా పవన్ వెంట పడేవారట.కానీ జగన్ అంచనాకు భిన్నంగా ఆ ఇద్దరూ ఒక్కటవ్వడంతో అధికారం వైసీపీ చేతుల నుంచి జారిపోయిందంటున్నారు. ఎన్నికల తర్వాత కార్యకర్తలు, పలువురు నేతలతో పలుమార్లు మాట్లాడిన జగన్..పవన్ విషయంలో విమర్శల డోస్ ఎక్కువైందన్న విషయాన్ని గ్రహించారట. అందుకే ఇప్పుడు ఆయన జోలికి వెళ్లకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు విజయవాడ సబ్‌జైలుకు వెళ్లిన జగన్..మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్‌పైనే తీవ్ర విమర్శలు చేశారు. అరగంటసేపు మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌ను ఒక్కమాట కూడా ఆడలేదు. ప్రభుత్వం అరెస్ట్లు చేస్తుంటే పవన్ ఏం చేస్తున్నారన్న ప్రశ్న కూడా వేయలేదన్న చర్చ జరుగుతోంది. ఇది జగన్‌లో మారిన వైఖరికి ఎగ్జాంపుల్ అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.డిప్యూటీ సీఎం హోదాలో పవన్ మాట్లాడిన తర్వాతే వైసీపీ సోషల్ మీడియా అరెస్టులు జరిగాయని, పవన్‌ను రెచ్చగొడితే రాజకీయంగా జరిగే లాభం కన్నా, నష్టమే ఎక్కువగా ఉంటోందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే తమ అధినేతకు చెప్పి..పవన్ విషయంలో సాఫ్ట్‌గా మాట్లాడాలని..అవసరమతే ఆయన ప్రస్తావన తేకపోవడమే బెటరని సూచించినట్లు తెలుస్తోంది. తమ సూచనతో జగన్ రూట్ మార్చారని పలువురు వైసీపీ లీడర్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు.జగన్ మద్దతుదారులుగా ఉన్నవారు కూడా పవన్‌కు అనుకూలంగా జపం చేస్తున్నారు. రేపోమాపో వైసీపీలో చేరబోతున్నారంటున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అయితే ఏపీకి ఆశాకిరణం పవన్ ఒక్కడేనని ఆకాశానికి ఎత్తుతున్నారు. కేంద్రం నుంచి ఏపీకి ఏది సాధించాలన్న పవన్‌తోనే సాధ్యం అవుతదని చెప్పుకొచ్చారు. ఇక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పవన్‌ను తక్కువ అంచనా వేశామని ఒప్పుకున్నారు.యూత్‌లో పవన్‌కు ఉన్న క్రేజ్..కూటమి బంపర్ విక్టరీకి ఉపయోగపడిందని కూడా చెప్పేశారు. లాస్ట్‌కు వైసీపీని వీడిన విజయసాయిరెడ్డి కూడా పవన్ పట్ల సాఫ్ట్ వాయిస్ వినిపించారు. ఇలా వైసీపీ అధినేత సన్నిహితులుగా ఉన్నవారంతా పవన్‌ను పొగుడుతున్నారు. జగన్ మాత్రం పవన్ పేరెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో సేనాని సెగ వైసీపీకి గట్టిగానే తాకిందన్న చర్చ జరుగుతోంది.

# 55 మంది డాక్టర్ల తొలగింపు

విజయవాడ, ఫిబ్రవరి 21, ఏపీలో ఏకంగా 55 మంది ప్రభుత్వ వైద్యులను విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 78 మందిలో 23 మంది ప్రభుత్వానికి సరియైన సమాధానం ఇవ్వగా, మిగిలిన వారిని విధుల నుండి తొలగించారు. ఒకేసారి భారీ సంఖ్యలో వైద్యులను తొలగించడం వెనుక పెద్ద కారణమే ఉంది. అదేమిటో తెలుసుకుందాం.కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, సెలవు పెట్టకుండా కొందరు వైద్యులు విధులకు డుమ్మా కొడుతూ.. వేతనాలు పొందుతున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ఏకంగా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ప్రభుత్వం పలు మార్లు వైద్యులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. మొత్తం 78 మంది వైద్యులు విధులకు గైర్హాజరు అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిలో కొందరు ప్రొఫెసర్ లు కాగా, మరికొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కావడం విశేషం. రోగులకు సేవలు అందించాల్సిన వీరు, విధులకు గైర్హాజరు కావడంపై లోకాయుక్తతో పాటు ప్రభుత్వం సీరియస్ గా పరిగణించింది.దీనితో 78 మంది ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు 23 మంది స్పందించి సరియైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన వారు సమాధానం ఇవ్వక పోవడంతో మరోమారు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ నోటీసులకు కూడా ఎటువంటి సమాధానం ఇవ్వక పోవడంతో, చేసేదేమి లేక ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. షోకాజ్ నోటీసులకు స్పందించని 55 మందిని విధుల నుండి ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు 55 మందిని తొలగించినట్లు లోకాయుక్తకు ప్రభుత్వం సమాచారం అందజేసింది.కాగా ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసి, రోగులకు ఇబ్బంది కలగకుండా చూసేలా ప్రభుత్వం కృషి చేయనుంది. మొత్తం మీద 2023లో అందిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త తీసుకున్న చొరవతో విధులకు గైర్హాజరు అవుతున్న 55 మందిని విధుల నుండి తొలగించడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకున్నారని, ఇలాంటి వైద్యులపై ప్రభుత్వం ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యుడు దేవుడితో సమానంగా భావించే సమాజంలో ఉంటూ.. విధుల పట్ల అశ్రద్ధ వహించే వైద్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ఇప్పుడు వినిపిస్తోంది. అసలే రానున్నది ఎండా కాలం. వడదెబ్బ సోకే అవకాశాలు ఎక్కువ. అలాగే పలు రకాల వ్యాధుల భయం కూడా ప్రజల్లో ఉన్న పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య శాఖ వైద్యశాలల తీరుతెన్నులపై ఓ నిఘా ఉంచాలని, అర్హత లేకుండా వైద్యం చేసే వ్యక్తులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# నేడు అంతర్జాతీయ కవలల దినోత్సవం.



సృష్టిలో కవలలు ఒక అద్భుతం. జన్యుపరమైన అమరిక వల్ల ఈ విధంగా శిశువులు ఏకరూపంలో జన్మిస్తారని విజ్ఞానశాస్త్రం చెబుతున్నా ఇంత సారూప్యత కనిపించడం అద్భుతమే.. రూపంలోనే కాకుండా కొందరు లక్షణాల్లోనూ ఏకత్వం చూపిస్తారు. మరికొందరు కవలల్లో ఆలోచనలు భిన్నంగా ఉండటం ఎక్కువగా కనిపిస్తుంది. కవలలు జన్మించడం ఆ తల్లిదండ్రులకు మధురానుభూతి, శిశువులకు మరుపురాని అనుభూతి. బిడ్డలిద్దరినీ ఒకేలా తయారు చేసి అమ్మానాన్నలు సంబరపడిపోతుంటారు. వారికంటూ ఓ రోజు ఉండటం విశేషం. కవలల దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 22 న జరుపుకుంటారు . ప్రపంచవ్యాప్తంగా దాదాపు 125 మిలియన్ల 'మల్టీపుల్స్' (ఒకే కాన్పులో జన్మించిన ఒకరికన్నా ఎక్కువమంది) ఉన్నారు. ప్రపంచం లో మొట్టమొదట సారి కవలల దినోత్సవాన్ని పోలెండ్ వారు 1976లో నిర్వహించారు. కవలలందరికి ప్రపంచ కవలల దినోత్సవ శుభాకాంక్షలు.

# సిక్కోలు వైసీపీలో గ్రూపుల గోల

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో గ్రూపుల గోల చల్లారడం లేదు. ఎన్నికలకు ముందు కూడా పార్టీలో గ్రూపు పాలిటిక్స్‌కు చెక్ పెట్టకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని అంటున్నారు క్యాడర్, లీడర్లు. వైసీపీ ముఖ్యనేతల దగ్గరే తమ ధిక్కార స్వరం వినిపిస్తున్నారట. ఇప్పుడైనా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చాలని లేకపోతే మరోసారి నష్టపోవాల్సి వస్తుందని పార్టీ పెద్దలకు తెగేసి చెప్తున్నారట క్యాడర్. అయితే ఇప్పటికే వైసీపీ అధిష్టానం కొంత నష్టనివారణ చర్యలు మొదలుపెట్టింది. ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ తమ్మినేని సీతారాం, టెక్కలి ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌ను తప్పించింది. తమ్మినేనికి పార్లమెంటరీ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్‌కు టెక్కలి నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చింది అధిష్టానం. ఇక మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇంచార్జులను మార్చాలని పట్టుబడుతున్నారట క్యాడర్. ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గొర్లే కిరణ్ కుమార్, రాజాం ఇంచార్జ్‌గా ఉన్న డాక్టర్ తలే రాజేష్, పాతపట్నం ఇంచార్జ్ రెడ్డి శాంతి, ఇచ్ఛాపురం ఇంచార్జ్ పిరియా విజయలను మార్చాలని పట్టుబడుతున్నారట వైసీపీ కార్యకర్తలు, లీడర్లు. ఎలక్షన్ తర్వాత రాజాం నియోజకవర్గ పరిస్థితి మరింత దయనీయంగా తయారైందంట. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన డాక్టర్ తలేరాజేశ్ ఇప్పుడు పేరుకే ఇంచార్జ్‌గా ఉన్నారట. పార్టీ కార్యక్రమాలకు కూడా పాల్గొనడం లేదట. అయితే రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంచార్జ్‌గా ఉండేందుకు ఆసక్తి కనబరుస్తున్నారట. క్యాడర్ కూడా జోగులుకే జై కొడుతున్నారట. ఇక ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గ్రూప్ పాలిటిక్స్ ఇబ్బందికరంగా మారాయట. ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పీ ఛైర్మన్ పిరియా విజయసాయిరాజ్ వేర్వేరు వర్గాలను మెయింటెన్ చేస్తున్నారు. దాంతో ఇచ్ఛాపురంలో కొత్త వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నారట స్థానిక నేతలు. ఇచ్ఛాపురంలో గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలంటే ఇంచార్జ్‌ను మార్చి కొత్త వ్యక్తిని నియమించాలంటున్నారట ద్వితీయ శ్రేణి నేతలు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గ్రూపుల గోలతో నిత్యం రచ్చకెక్కేవి ఎచ్చెర్ల పాతపట్నం నియోజకవర్గాలు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు, నాటి ఎమ్మెల్యేల తీరు నచ్చక పలువురు వైసీపీని విడిచిపెట్టి వెళ్లారు. గొర్లే కిరణ్‌ను మార్చాలని ఎచ్చెర్లలోని ఆయన వ్యతిరేక గ్రూపు డిమాండ్ చేస్తోందట. ఇక పాతపట్నంలో నాన్ లోకల్ అయిన రెడ్డి శాంతిని తప్పించి స్థానిక నేతలకు నియోజకవర్గ బాధ్యతలు కట్టబెట్టాలంటున్నారు క్యాడర్. ఘోర ఓటమి పాలైనా నేతల గ్రూపుల గోల మాత్రం చల్లారడక పోవడంతో కార్యకర్తలు విసిగిపోతున్నారట. అధిష్టానం దిద్దుబాటు చర్యలకు దిగుతుందో లేదోనని నిట్టూర్పుతో ఎదురు చూస్తున్నారట. సిక్కోలు నేతలను వైసీపీ అధినేత ఎంతవరకు సెట్ చేస్తారో చూడాలి మరి.

# ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు.

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది. ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చేరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసు కుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటిపైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది. ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లూ.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది. ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.

ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి. నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది. ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి. ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది. కాబట్టి యూరప్‌కు సొంత సైన్యం అవసరమని చాలా మంది అభిప్రాయ పడుతున్నారనీ.. ఇప్పుడు ఆ టైం వచ్చిందని జెలెన్స్కీ అన్నారు. యూరప్, అమెరికా మధ్య ఉన్న చిరకాల బంధం ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు. ఇక, శిక్షణా విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు సైన్యాన్ని పంపాలని యోచిస్తోందని.. ఇది నాటో దేశాలకు ప్రమాదమని హెచ్చరించారు. అయితే, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడంలో విఫలమైతే దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సి ఉంటుందన్నారు ప్రెసిడెంట్ జెలెన్స్కి. అమెరికా సైనిక మద్దతు లేకుండా తమ దేశం రష్యాను ఎదుర్కోలేదని ఒప్పుకున్నారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో తమకు ట్రంప్, సైనిక సహాయాన్ని అపివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీలతో ఫోన్‌లో మాట్లాడారు., ఉక్రెయిన్ విషయంలో రష్యాతో శాంతి చర్చలకు సిద్ధపడిన ట్రంప్.. యూరప్‌ను రెచ్చగొట్టే విధంగా ఒక పనిచేశారు. శాంతి పరిష్కారంలో భాగంగా ఏ దేశాలు ఉక్రెయిన్‌కు దళాలను మోహరించడానికి సిద్ధంగా ఉంటాయి..? రష్యాపై ఆంక్షలను పెంచడానికి ఏ ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి..? వాటిలో ఇప్పటికే ఉన్న వాటిని మరింత కఠినంగా అమలు చేయడం వంటి ఆరు అంశాలపై ప్రశ్నలతో కూడిన ఒక పత్రాన్ని అమెరికా యూరోపియన్ మిత్రదేశాలకు పంపింది. అయితే, నాటోలో అమెరికా రాయబారిగా ఉన్న జూలియాన్ స్మిత్ దీనిపై స్పందిస్తూ.. ఇలాంటి సంక్లిష్టమైన దౌత్య పనికి సాధారణంగా వారాల తరబడి సమావేశాలు జరుగుతాయనీ.. ఇలా ప్రశ్నాపత్రాలు నింపినంత మాత్రాన పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదని అన్నారు. ఇక, పారిస్‌లో యూరప్ నాయకులు ఏది సాధించినా, ఉక్రెయిన్‌పై చర్చల్లో సీటు సాధించకపోతే.. అది యూరప్ సూసైడ్ చేసుకున్నట్లే అనుకోవాలి. ఇప్పుడు యూరప్ ముందున్న దారి? చివరి నిర్ణయం తీసుకోడమే. ముఖ్యంగా, భద్రతా పరంగా ఉక్రెయిన్ నుండి.. లేకపోతే.. యూరప్ నుండే దూరంగా ఉండాలని అమెరికా ప్లాన్ చేస్తే.. యూరప్ కచ్చితంగా తమ రక్షణ కోసం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. తమ సైన్యాన్ని పెంచుకోవాలి. ఎందుకంటే, అమెరికా అడ్డులేకపోతే? రష్యాను ఆపడం ఎవరి తరం కాదు. దానికి, యూరప్ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.

## జడ్చర్ల ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్..

## 80 మంది విద్యార్థులకు అస్వస్థత

జడ్చర్ల మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి వద్ద ఉన్న ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్తో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైయారు. విషయం బయటికి రాకుండా డాక్టర్లను యూనివర్సిటీకి పిలిపించి వైద్యం అందించిన సిబ్బంది, విద్యార్థుల ఆరోగ్యం నయం అవ్వకపోవడంతో విషయం బయటకు పొక్కింది. కేవలం 27 మందికే అస్వస్థత అని నిర్వాహకులు తెలిపారు. . కానీ దాదాపు 80 మంది విద్యార్థులకు అస్వస్థత అని సమాచారం. బయట ఫుడ్ తినడం వల్ల జరిగిందని చెప్తున్న నిర్వాహకులు, లేదు హాస్టల్ ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థులు తేల్చి చెప్పారు.

# అడ్డంగా బుక్కైన జగన్...



విజయవాడ, ఫిబ్రవరి 21, ఏదైనా చేస్తే నమ్మేలా చేయాలి. అబద్ధం ఆడినా అద్దంలో ఉండాలి. లేకుంటే ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పదు. రాజకీయాల్లో రకరకాల జమ్మిక్కులు చేసే వ్యూహకర్తల బృందాలు వచ్చాయి. ఆపై సోషల్ మీడియా విభాగాలు చాలా రకాల కసరత్తులు చేస్తాయి. అయితే ఇప్పుడు అవి చేసే ప్రయత్నాలు ఇట్టే తెలిసిపోతున్నాయి. నిన్నటి కి నిన్న విజయవాడ సబ్ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు జగన్మోహన్ రెడ్డి. ఆ క్రమంలో జైలు బయట జరిగిన ఓ ఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. జగన్మోహన్ రెడ్డి పై ఓ బాలిక పెంచుకున్న పిచ్చి ప్రేమ బయటపడింది. అయితే దీని వెనుక ఐపాక్ టీం ఉందని తేలిపోయింది. జగన్మోహన్ రెడ్డితనకంటే.. ఎక్కువగా నమ్మింది ఐప్యాక్ టీంనే. వాళ్లు నిలబడమంటే నిలబడతారు. కూర్చోమంటే కూర్చుంటారు. అంతలా ఉంటుంది జగన్మోహన్ రెడ్డి పై ఐప్యాక్ టీం ప్రభావం. 2019లో తన విజయానికి ఐ ప్యాక్ టీం కారణమని జగన్మోహన్ రెడ్డి బలంగా నమ్మారు. అయితే 2024లో ఓటమికి కూడా అదే ఐప్యాక్ కారణమని చెప్పిన జగన్మోహన్ రెడ్డి వినడం లేదు. ఇంకా వారినే నమ్ముకుంటున్నారు. దీంతో పాత చింతకాయ పచ్చడి మాదిరిగా వారు ఏవేవో స్కీములు వేస్తున్నారు. అందులో భాగంగానే విజయవాడ సబ్ జైలు వద్ద జరిగిన చిన్నారి యాక్షన్ అంటూ ప్రచారం నడుస్తోంది. విజయవాడ రోడ్ షోలో ఓ చిన్నారి ఏడుస్తూ జగన్ వద్దకు చేరుతుంది. తండ్రి భుజాల మీద కూర్చోబెట్టుకుని దగ్గరకు తీసుకెళ్లాడు. వ్యక్తి వ్యక్తి కుక్క పెట్టి జగన్మోహన్ రెడ్డి దగ్గర తీసుకున్నారు. ఆ పాప వెంటనే సెల్ఫీ తీసుకుని ఆనందించింది. అయితే అక్కడితో ఆ ఎపిసోడ్ ముగియలేదు. చదువుకున్న ఏడుపు ఆపేసి సెల్ఫీ తీసుకోవడమే ఫక్కున నవ్వు తెప్పించే అంశం. మొత్తం ఇది ఒక డ్రామాను తలపించింది. ఐ ప్యాక్ నాటకంగా భావించిన టిడిపి సోషల్ మీడియా వెతికి వెతికి మరి పట్టుకుంది. తెర వెనుక ఏం జరిగిందో వివరించే ప్రయత్నం చేసింది.

అయితే అలా ఏడ్చిన చిన్నారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని.. ఆమె తండ్రి బంగారు నగల దుకాణంలో మంచి ఉద్యోగం చేస్తున్నాడని.. తల్లి కూడా ప్రైవేటు ఉద్యోగి అని.. పాప చదివేది రవీంద్ర భారతి స్కూలులో అని తేలిపోయింది. అంటే అది ఉన్నతమైన కుటుంబమే కదా. దీంతో ఈ టోటల్ వ్యవహారం ఒక ఫన్ ఎపిసోడ్ గా మిగిలిపోయింది. ఐప్యాక్ చేసిన నాటకాలుగా తేలిపోయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఇదో ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈసారి నిజంగా జరిగిన ఘటనలను బయటపెట్టినా.. అదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సృష్టి అని భావించేలా పరిస్థితికి వచ్చింది.

**చిన్నారి దేవిక చుట్టూ స్టోరీ**

చిన్నారి దేవిక.. ఈ పేరు ఇప్పుడు మారుమోగిపోతోంది. ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్‌బుక్ ఇలా ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ ఓపెన్ చేసిన ఈ చిన్నారి పేరే వినిపిస్తోంది. అందుకు కారణం ఆ చిన్నారి వైఎస్ జగన్‌ను చూడాలంటూ ఏడుస్తూ మరీ ఫొటో దిగడం.. ఆ ఫొటో, వీడియోలు వైరల్ కావడం. వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వల్లభనేని వంశీ పరామర్శించేందుకు విజయవాడలోని జిల్లా కారాగారానికి వచ్చారు. దీంతో జగన్ ను చూడడానికి వైసీపీ అభిమానులు అక్కడికి భారీగా చేరుకున్నారు. అందులో దేవిక అనే పాప కూడా అక్కడికి వచ్చింది. జగన్ తో ఫొటో దిగడానికి పట్టుబట్టింది దీంతో జగన్ బయటకు వచ్చి ఆమెను ముద్దాడారు. అనంతరం ఆ చిన్నారి జగన్‌తో సెల్ఫీ తీసుకుంది.

**దేవికపై ట్రోలింగ్స్**

ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. దీంతో ఆమెపై ట్రోలింగ్ మొదలైంది. ఒక్కొక్కరు ఒక్కో విధంగా ట్రోలింగ్ చేయడం మొదలు పెట్టారు. అందులో ఒకరు ట్వీట్ చేస్తూ.. "సొంత నిర్ణయాలు తీసుకోడు.. ఐ ప్యాక్ ఏమి చెప్తే అది చేస్తాడు" అంటూ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇంకొరేమో "సొంత మేన అల్లుడి ఉ మేన కోడల్ని మోసం చేసినోడు.. ఊళ్ళో ఉన్నోళ్లకి మేన మామ.. వాళ్ళ వయసు ఏంటి చేయుస్తున్న పనులేంటి" అంటూ ట్వీట్ చేశారు.

అలాగే స్వంత చెల్లిని, బాబాయి కూతురుని పేటిఎం బ్యాచ్‌తో బూతులు తిట్టించే ఈ మహానుభావుడు.. జనాల పిల్లల్ని మాత్రం ప్రేమగా చూస్తాడని నమ్మే వెర్రి గొర్రెలు ఆంధ్రాలో లేరని ఇంకా తెలియదా.. ఐ ప్యాక్ డ్రామాలు ఆపండ్రా.. చిరాకేస్థుంది అంటున్నారు. ఈ మేరకు కావాలనే వైసీపీ వాళ్లు ఈ డ్రామా చేయించారంటున్నారు. అక్కడి దిగిన ఫోటోలకు సంబంధించి కెమెరా యాంగిల్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. మరోవైపు ఆ చిన్నారి తల్లినే మార్చేసి.. వేరొకరితో పోల్చుతున్నారు. దీంతో రాజకీయాల కోసం ఆ చిన్నారి తల్లినే మార్చేసిన సోషల్ మీడియా సైకోలు అంటూ ఇంకొందరు విరుచుకు పడుతున్నారు. అలాగే మరొకరు "ఈ అభిమానం ఐప్యాక్ సొంతం, అసలు ఐప్యాక్ లేకపోతే మీకు ఇలాంటి వీడియోలు ఎక్కడ నుంచి వస్తాయ్..! మీ పేటీఎం బ్యాచ్‌కి దండాలు పెట్టాల్సింది" అంటూ అందుకు సంబంధించిన వీడియోలు షేర్ చేస్తున్నారు. "ఐ ప్యాక్ టీం రంగంలోకి దిగింది అనుకుంటా ఇంకా ఇలాంటివి ఎన్నో వస్తాయో. కానీ ప్రతీ సారి జనాలను మోసం చేయలేవు జగన్" అంటూ మరొకరు ట్వీట్ చేశారు. లా టీడీపీ ఫ్యాన్స్ విమర్శలు చేస్తుంటే.. వైసీపీ ఫ్యాన్స్ మాత్రం ఇలాంటి అభిమానం, ప్రేమ వైఎస్ జగన్‌కు మాత్రమే సొంతం అంటూ మరోవైపు వీడియోలు విసృతంగా షేర్ చేస్తున్నారు. ఇక ఆ చిన్నారి దేవిక అలాగే ఆమె ఫ్యామిలీపై కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దేవిక తండ్రి ఓ షాప్‌లో పాట్నర్ అని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ వాస్తవంగా ఆ చిన్నారి తండ్రి ఒక షాప్‌లో నెలవారీ జీతానికి పనిచేస్తున్నారని తెలిసింది. అలాగే వీరికి ఒక అపార్ట్‌మెంట్ ఉందని అంటున్నారు. కానీ వారు ఉండేది ఒక అపార్ట్‌మెంట్‌లోని అద్దెకు అని తెలుస్తోంది. ఇక ఆ చిన్నారి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. అయితే వాస్తవం ప్రకారం.. దేవికా రవీంద్ర భారతిలో చదువుతున్నట్లు తెలిసింది. ఇక ఆ పాపపై ఎందుకు ఇన్ని ట్రోలింగ్స్ చేస్తున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ చిన్నారి విషయంలో టీడీపీ, వైసీపీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టుల యుద్ధం చేస్తున్నారు. ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. దీంతో ఎవరి వాదన కరక్టో తెలియక నెటిజన్లు జుట్టు పీక్కుంటున్నారు.


# బ్రిటీషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి -నేడు ఆయన వర్ధంతి



భారతదేశంలో తొలి స్వాతంత్ర్య తిరుగుబాటు 1857లో మొదలైంది. కానీ అంతకు పదేళ్ల ముందే బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. 1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరిలో ఆయన వీరమరణంతో ముగిసింది. ఈ 8 నెలల కాలంలో బ్రిటీష్ వారిని ముప్పుతిప్పలు పెట్టి.. మూడు కాదు ముప్పై చెరువుల నీళ్లు తాగించాడు నరసింహారెడ్డి. తనకు రావాల్సిన భరణాన్ని ఇవ్వకుండా.. తన అనుచరుడిని అతి దారుణంగా బ్రిటీష్ వాళ్లు చంపేయడంతో వాళ్లపై తిరుగుబాటు చేస్తాడు ఉయ్యాలవాడ. కోయిలకుంట్లతో పాటు మరికొన్ని ధనాగారాలపై తన అనుచరులతో దాడి చేసి.. వాటిని దోచేస్తాడు నరసింహారెడ్డి. ఆ తర్వాత ఆయన కోసం బ్రిటీష్ వాళ్ళు వెతుకుతారు. తనను పట్టుకోవాలని చూసిన బ్రిటీష్ వాళ్లను కూడా చంపేస్తాడు రెడ్డి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు వాళ్ల ఖజానాలపై పడి తుపాకులతో పాటు నగదును కూడా దోచుకెళ్లేవాడు ఉయ్యాలవాడ. ఆ రోజుల్లోనే ఉయ్యాలవాడను పట్టుకుంటే 1000 రూపాయల నజరానా ప్రకటించింది బ్రిటీష్ ప్రభుత్వం. దాన్నిబట్టి ఆయన ఎంతగా వాళ్లను భయపెట్టాడో అర్థం చేసుకోవచ్చు. కడప స్పెషల్ కమిషనర్ కేసు విచారణ జరిపి, నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమేకాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు. 1847 ఫిబ్రవరి 22న ఉదయం 7 గంటలకు జుర్రేటి వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 దాకా కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు.

# భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్

## -నేడు ఆయన వర్ధంతి




ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఈయనకు భారతరత్న అవార్డు సైతం ఇచ్చింది. అంతేకాదు ఈయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఈయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో అయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లాడు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు. అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.. అతను జమాలుద్దీన్ ఆఫ్ఘానీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలో ఆసక్తి చూపేవాడు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు. ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్, సయీద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నారు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్ని అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి. విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్-హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. 1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్బంధించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్థించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు. అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలిసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని విపరీతంగా బాధించింది. మౌలానా ఆజాద్ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. 1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది.

## లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట. యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

## పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం



న్యూఢిల్లీ ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్) దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది. వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి. ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు. అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు. మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

## అలిగి ఇంటిని విడిచిపోయిన బాలికలు సురక్షితంగా అప్పగింత

గన్నవరం కాలేజీకి సరిగా వెళ్లడం లేదనే కోపంతో తల్లిదండ్రులు మందలించారని, మనస్థాపానికి గురై ఇంటి నుండి పారిపోయిన ఐదుగురు మైనర్ బాలికలను గుర్తించి, సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు గన్నవరం పోలీసులు. వివరాల్లోనికి వెళితే గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామానికి చెందిన సల్మాన్ ఖాన్ అనే వ్యక్తి తన కుమార్తెను కాలేజీకి గైర్హాజరయిందని మందలించి, నాలుగు రోజులుగా కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచారు. గురువారం రాత్రి బాలిక తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి పడుకుంది. కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచుతున్నారని, తీవ్ర మనస్థాపానికి గురైన ఆ మైనర్ బాలిక, మిగిలిన నలుగురు స్నేహితురాళ్లతో కలిసి తెల్లవారుజామున ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోయింది. తెల్లవారుజామున 02:00 గంటల సమయంలో చూడగా తన కుమార్తె కనిపించకపోవడంతో, కంగారుపడిన తండ్రి సల్మాన్ ఖాన్ చుట్టుపక్కల బంధువులను, తన స్నేహితురాలను విచారించారు. తన కుమార్తెతో పాటు మరో నలుగురు స్నేహితురాళ్ళు కనబడడం లేదని వారి తల్లిదండ్రులు చెప్పడంతో, అందరూ కలిసి ఇంటి నుండి వెళ్లిపోయారని గ్రహించారు. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్-112 కాల్ చేసి తమ కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. ఆ కంప్లైంట్ ను గన్నవరం పోలీస్ స్టేషన్కు బదిలీ చేయగా, ఫిర్యాదు స్వీకరించిన గన్నవరం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు ఏ ఏ మార్గాల గుండా వెళ్ళిందీ తెలుసుకుని, వారు పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ లో ఉన్నట్లుగా గుర్తించి, అక్కడి పోలీసుల సహకారంతో వారిని గుర్తించి, కౌన్సిలింగ్ చేసి గన్నవరం స్టేషన్కు చేర్చారు.

## సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు బోల్తా



తిరుపతి తడ మండలం బోడి లింగాలపాడు జాతీయ రహదారిపై విద్యార్థులను తీసుకువెళుతున్న సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో 30 మంది విద్యార్థులుండగా, పలువురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే ప్రాణాపాయం లేకపోవడంతో వారు



## కర్నూలు లో బీజీఎస్ కేసు నమోదు

**కర్నూలు ప్రజాబలం ప్రతినిధి:** ప్రభుత్వ ఆస్పత్రిలో జీబీఎస్ కేసు వెలుగు చూసింది. కర్నూలు నగరంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన 44 ఏళ్ల ఒక మహిళ జ్వరం, కాళ్ల నొప్పులు, బలహీ నత లక్షణాలతో కర్నూలు జీజీహెచ్ లోచేరింది. ఆమెకు వైద్యులు పరీక్షలు నిర్వహించగా జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు బాధిత రోగిని ఏఎంసీలో ఉంచి, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్తో చికిత్స అందిస్తున్నారు వైద్యులు

# క్రమబద్ధీకరణకు ఓకే...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీపి కబురు చెప్పింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటూ ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ఇబ్బందిగా మారిన ఎల్ఆర్ఎస్ పై కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)కు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది.కేవలం మూడు నెలల్లో తేల్చి క్రమబద్ధీకరించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు ప్రత్యేక టీమ్ లను రెడీ చేశారు. గడిచిన నాలుగేళ్లుగా పెండింగులోవున్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇచ్చింది ప్రభుత్వం.సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్నవారికి మాత్రమే ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తించనుంది. బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి ఆధ్వర్యంలో ఈ అంశంపై సమీక్ష జరిగింది.ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని పేర్కొంది. అనుమతి లేని లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించింది. వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. వీరందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగులో ఉన్నవారు.. లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్ద సంఖ్యలో మిగిలిన ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరణ అమలయ్యేలా ప్రస్తుతం వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. ఒక లే అవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయ్యాయి. మిగిలిన 90 శాతం ప్లాట్లు రిజిస్టరు కాలేదు. ఎల్ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు.ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రాయితీ కూడా లభిస్తుంది. నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం చాలామంది పేద ప్రజలు, రియల్ సెక్టార్ ఎదురు చూస్తోంది. వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, ఈ వెసులుబాటు కల్పించింది. దాన్ని వినియోగించుకోవాలని మంత్రులు సూచించారు.ఎల్ఆర్ఎస్ అమల్లో పలు వెసులుబాట్లు కల్పిస్తున్నందున నిషేధిత జాబితాలోని భూముల ప్లాట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటులో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునే సౌకర్య కల్పించింది.అక్రమ లేఅవుట్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు అప్పటి బీఆర్ఎస్ సర్కారు ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం)-2020 ను అమల్లోకి తెచ్చింది. రూ.వెయ్యి చొప్పున ఫీజు విధించి దరఖాస్తులు ఆహ్వానించింది. వారిలో చాలా మంది స్పందించారు. కొన్నింటిని పరిశీలించి పరిష్కరించారు. పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ ప్రక్రియ మధ్యలో ఆగిపోయింది.ఈ మేరకు కోర్టు ఉత్తర్వులకు లోబడి ఫీజు చెల్లించి నిర్మాణాలకు అనుమతులు పొందారు కొందరు. అయితే మెజారిటీ దరఖాస్తులు మాత్రం పెండింగ్‌లో ఉండిపోయాయి. 14 శాతం ఫీజులు చెల్లించి భవన నిర్మాణాలకు అనుమతులు పొందారు. చాలా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టడంతో కదలిక మొదలైంది.రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు వచ్చినట్టు ప్రభుత్వ వర్గాల మాట. వాటిలో 9 లక్షలకు సంబంధించి మాత్రమే పరిష్కారం లభించింది. కేవలం 39 రోజుల్లో వీలైనన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి వుంది. రాయితీ ప్రకటించిన నేపథ్యంలో దరఖాస్తుదారులు ముందుకు రావచ్చని భావిస్తోంది ప్రభుత్వం.

# శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఖమ్మం ప్రజాబలం ప్రతినిధి:** నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లోని శ్రీ చైతన్య క్యాంపస్ లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న దేగల యోగానందిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఉదయం స్టడీ అవర్ కు వచ్చి తిరిగి హాస్టల్ కి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలుది అల్లూరి సీతారామరాజు జిల్లా , ఎటపాక గ్రామం, తండ్రి సత్యరాజ్.

## యూరియా కొరత .. రైతులు ఆగ్రహం

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ సొసైటీలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సమాచారంతో ... రైతులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కానీ సొసైటీకి 350 బస్తాలు మాత్రమే రావడంతో కొంతమంది రైతులకు బస్తాలు దొరకలేదు. దీనిపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుకుబడి ఉన్నవాళ్లకే యూరియా బస్తాలు అందజేశారని మండిపడ్డారు. తక్కువ బస్తాలే ఉన్నప్పుడు అందరికీ వచ్చేలా చూడాలి కదా అని ప్రశ్నించారు.

# భార్య హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు

విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం చుక్క పేట గ్రామానికి చెందిన ఏకల గౌరి ని భర్త ఏకల సత్యనారాయణ హత్య చేసిన కేసులో హంతకుడు సత్యనారా యణ ను పెద మానాపురం పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి పెద మానాపురం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ హత్య చేసి పారిపోయిన హంతకుడు వివిధ ప్రాంతాల్లో పనులు చేసుకొని భార్య బతికి ఉందా లేదా, పిల్లలు ఎలా ఉన్నారో తెలుసుకునేందుకు వచ్చిన వ్యక్తి ని పట్టుకున్నట్లు తెలిపారు. భార్య మీద అను మానం తో హత్య చేసి నట్లు నిందితుడు తెలిపినట్లు డిఎస్పీ తెలిపారు. సకాలంలో హత్య చేసిన వ్యక్తి ని పట్టుకున్న సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో గజపతినగరం సిఐ జిఎవి రమణ, ఎస్సై జయంతి పాల్గొన్నారు.

# అద్దెకు తెచ్చిన కార్ల అమ్మకాలు పోలీసుల అదుపులో సూత్రధారి

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:**జల్సాలకు అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలనే తలంపుతో వివివి కార్ టూర్స్ ట్రావెల్స్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని వాటిని విక్రయిస్తున్న చీటర్స్ ముఠా ప్రధాన సూత్రదారిని అరెస్టు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు రిమాండుకు తరలించారు..అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన విశ్వపణీంద్ర జీవనోపాదికై ఖాతరు వెళ్లిన అతను గాజులరామారం దేవేందర్ నగర్ లో వివివి కార్ టూర్స్ ట్రావెల్స్ సంస్థ ను ప్రారంభించారు.. అద్దె చెల్లింపులు హామీ ఇస్తూ కార్ యజమాని శశిధర్ తో వాహన లీజు ఒప్పందాలు చేసుకొని రెండు మూడు నెలలు అద్దె చెల్లించి ఆపై అద్దెలు ఆపివేసాడు.. దీంతో కార్ యజమాని అద్దె చెల్లించకుండా తప్పించుకు తిరుగుతూ చివరికి తన కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యాడు.. దీంతో భాదితుడు జగద్గిరిగుట్ట పోలీసులకు పిర్యాదు చేసాడు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విశ్వపణీంద్రను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగె లాగితే డొంక కదిలినట్లుగా గా అతను అనేక మందితో అద్దె ఒప్పందాలు చేసుకొని 32 కార్ల తో ఉడాయించి వాటిని విక్రయించినట్లు గా గుర్తించారు.... ఈ కుంభకోణంలో మరో ముగ్గురు రమణ, సత్యనారాయణ,వెంకటేష్ లు ఉన్నట్లు పోలీసులు తేల్చారు.. వారు ముగ్గురు పరారీలో ఉన్నారు.
తనఖా పెట్టిన మరియు కొన్నింటిని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రంలో తక్కువ ధరకు విక్రయించిన 32 కార్లకు గాను 26 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. వాటి విలువ దాదాపు 2.5 కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని అంచనా..నిందితుని అరెస్టు చేసి రిమాండుకు తరలించి మరో

# ఏడాది తర్వాత ఎన్నికల వేడే...

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21 ఎన్నికల ముందు అభ్యర్థుల ప్రచార హోరు.. పార్టీలలో చేరికల జోరు కనిపిస్తుంది. ఎన్నికలు ముగిసిన మరుక్షణం, ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ అనేలా పరిస్థితి మారిపోతుంది. కానీ ఓ నియోజకవర్గంలో మాత్రం నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లు ప్రతిరోజు ఎన్నికల సీన్ కనిపిస్తోందట. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా నాయకులను, కార్యకర్తలను తమ పార్టీలలో చేర్చుకుంటూ పొలిటికల్ హీట్ పెంచేస్తుండటం చర్చల్లో నలుగుతుంది. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటుకోవడానికి అక్కడ రెండు పార్టీ నేతలు పొలిటికల్ హీట్ పెంచుతున్నారంట.. .ఎన్నికల ముందు పార్టీలు తమ బలం పెంచుకునేందుకు ఇతర పార్టీలలోని నాయకులను చేర్చుకోవడం.. ఎవరు వచ్చినా వెల్కమ్ చెప్పడం రొటీన్‌గా జరిగేదే .. అయితే అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎలక్షన్స్ ముగిసినా.. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాయకులు, కేడర్న్ చేర్చుకోవడానికి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాయకులు, కార్యకర్తల దగ్గరకి వెళ్లి బాబ్బాబు మా పార్టీలోకి రండి అంటూ రెండు పార్టీల్లోని నాయకులు గ్రామాల మీద పడుతుండడంతో.. ఇదేందయ్యా అంటూ స్థానికులు ఆశ్చర్యపోతున్నారట.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి మధ్య ఆధిపత్య పోరులో ఎవ్వరూ తగ్గట్లేదు. పాలకుర్తి నియోజకవర్గంలో నాదంటే నాదే పైచేయి అని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసినా.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పట్టు కోసం ఎవరికి వారు వలసలను ప్రోత్సహిస్తూ పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. తమ పార్టీల్లోకి ఎవరు వస్తానన్నా వెల్‌కమ్ చెప్పేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఝాన్సీ రెడ్డికి కీలక అనుచరునిగా ఉన్న ఎస్సార్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎర్రబెల్లి తమ పార్టీలో చేర్పించి కాస్త పైచేయి సాధించాడు. అయితే దానికి కౌంటర్ గా ఎర్రబెల్లి అనుచరుడు బిల్లా సుధీర్ రెడ్డిని ఝాన్సీరెడ్డి కోడలు , ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇలా ఒకరికొకరు తగ్గేదేలే అంటూ వలసల పర్వానికి తెరలేపితే, బీఆర్ఎస్ లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి ఇంకాస్త దూకుడు పెంచారు. రాయపర్తి నియోజకవర్గంలోని తండాలలో తిరుగుతూ 15 రోజుల్లోనే 1200 మందికి పైగా గ్రామీణ స్థాయి కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన శ్రీనివాస్ రెడ్డి, ఝాన్సీ రెడ్డికి కంట్లో నలుసులా మారారని చర్చ జరుగుతుంది. గత కొద్ది రోజులుగా స్పీడ్ పెంచిన శ్రీనివాస్‌రెడ్డి జయరామ్ తండా, బాలునాయక్ తండా, ఏకేతండా, పెరికవేడు, మైలారం, సన్నూరు గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులను వందల సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేర్చుకుని గులాబీ కండువా కప్పారు. మరోవైపు పాలకుర్తి మండలంలోనూ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి వలసలపర్వం కొనసాగుతోంది.స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయట్లేదని.. ఆ అసంతృప్తితో కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వలసలు పెరగడానికి కారణమన్న చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది. మరోవైపు మార్పు కోసం ఓటు వేస్తే కనీసం తమను ఝాన్సీరెడ్డి పట్టించుకోవట్లేదని, ఇచ్చిన హామీల అమలు పక్కన పెడితే.. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను పరామర్శించి భరోసా ఇచ్చేందుకు సైతం తమ నాయకురాలు రావట్లేదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నాయంట . ఇదే అదనుగా బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో తిరుగుతూ, కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది.కొద్దిరోజుల నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి సైతం నియోజకవర్గంలో తిరుగుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ క్యాడర్‌ని సంసిద్ధం చేస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 6 జడ్పీటీసీలు, 6 మండల ప్రజా పరిషత్తులను గులాబీ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతోందని ప్రచారం చేస్తూ క్యాడర్లో ఉత్సాహం నింపుతున్నారు. అదలా ఉంటే క్షేత్రస్థాయిలో ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీరుతో విసుగు చెందిన క్యాడర్ సైతం ఎర్రబెల్లి వైపే మొగ్గుచూపుతోందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ క్రమంలో హస్తం నీడ నుంచి బయటకు వచ్చి పలువురు కారు ఎక్కేస్తున్నారని.. పరిస్థితి చక్కదిద్ది ఆ వలసలకు చెక్ పెట్టకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో హస్తం పార్టీకి మొండి చేయి తప్పదనే చర్చ జరుగుతుంది.

# ఈటెల వర్సెస్ అరుణ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21 తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక క్లయిమాక్స్‌కు చేరిందా? రేసులో ఇద్దరు నేతలు మిగిలారా? ఎవరి వైపు అధిష్టానం మొగ్గు చూపుతుంది? తొలుత ఈటెల వైపు మొగ్గు చూపినా, అరుణ అయితే బెటరని ఓ అంచనాకు వచ్చిందా? ఈటెలకు మరో పదవి ఇవ్వాలనే ఆలోచన చేస్తోందా? దీనిపై ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరుగుతోంది?తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోంది. తొలుత జనవరి సెకండ్ వీక్‌లో ప్రకటన వస్తుందని జోరుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరి చివరలో అని అంటున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని వరంగల్ పర్యటనలో వెల్లడించారు. దీంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ నేతలు, కార్యకర్తల్లో మొదలైంది.తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం బీసీల చుట్టూనే తిరుగుతోంది. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నట్లు కులగణన నివేదిక తేల్చింది. ఈవిషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. సంస్థల ఎన్నికల్లో మా పార్టీ 42 సీట్లను బీసీలకు ఇస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గినా, పార్టీ పరంగా తాము సీట్లు కేటాయిస్తామని స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలో బీజేపీ ఆలోచనలో పడింది.తొలుత ఈటెలను నియమించాలనే దాదాపు ఓ అంచనాకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తే ఆ ట్రాప్‌లో పడ్డామనే అపవాదు వస్తుందని కమలనాథులు భావిస్తున్నారట. ఎలాంటి సమస్య లేకుండా మహిళకు అప్పగిస్తే బాగుంటుందని మెజార్టీ నేతలు చెబుతున్నారు. అలాగైతే రేసులో ఉన్న ఏకైన మహిళ డీకె అరుణ. మహిళా కోటాలో ఆమెని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే ఈటెలకు బిగ్ షాక్ తప్పదని అంటున్నారు.బీజేపీ ఆలోచన వెనుక కారణాలు చాలానే ఉన్నాయట. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అధ్యక్షురాలిగా డీకే అరుణను నియమిస్తే పార్టీ మంచి ఫలితాలు వస్తాయని లెక్కలు వేస్తోందట ఆ పార్టీ. దీనిద్వారా దక్షిణ తెలంగాణ లో పార్టీ పట్టు సాధించేందుకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన పార్టీలు మహిళలకు అధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భం లేదు. ఇది పార్టీకి కలిసి వస్తుందని భావిస్తోందిడీకే అరుణ విషయానికొస్తే.. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఆమె సొంతం. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఎంపీగా కొనసాగుతున్నారు. అరుణకు పగ్గాలు అప్పగిస్తే పార్టీ బలోపేతం అంచనా వేస్తున్నారు. గతంలో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పని చేశారామె. కేంద్రం మైనార్టీ, వక్ఫ్ బోర్డు ఆస్తుల కమిటీలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన తర్వాత తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా డీకే అరుణకు అవకాశం కల్పిస్తారని ఆమె వర్గీయులు భావించారు. అయితే ఆ పదవి బండి సంజయ్‌కు దక్కింది. మరో పదవి వస్తుందని ఆమె చాలా ఆశలు పెట్టారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో వరుసగా బీజేపీ విజయం సాధించింది. ఈ క్రమంలో ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలైనట్టు తెలుస్తోంది. మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతల ఉత్కంఠకు ఎప్పుడు

# బీసీల ఘట్టూనే రాజకీయం

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21 తెలంగాణలో రాజకీయాలు బీసీల చుట్టూనే తిరుగుతున్నా యా? అధికార కాంగ్రెస్ పార్టీ వేసిన అస్త్రానికి విపక్షాల్లో వణుకు మొదలైందా? అదే జరిగితే తమ పరిస్థితి ఏంటని నేతలు ఎందుకంటున్నారు? వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే రాజకీయాలు తిరుగుతాయా? అదే జరిగితే బీఆర్ఎస్ పరిస్థితి ఏంటనేది అసలు చర్చ. దీనిపై హైకమాండ్ నుంచి నేతలకు ఎలాంటి సంకేతాలు వచ్చాయి?రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తులు వేయాలి.

సమయం, సందర్భంగా వ్యవహరించిన వారు మాత్రమే నిలదొక్కుకుంటారు. లేకుంటే వెనుకబడిపోవడం ఖాయం. తెలంగాణలో రాజకీయాలు ఇప్పుడు బీసీల చుట్టూనే తిరుగుతోంది. కాంగ్రెస్ ప్లాన్ ప్రకారం బీసీలకు రాజ్యాధికారం కావాలనే పట్టుబడుతున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ. ఈ క్రమంలో తెలంగాణలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదిలోపు కులగణన చేపట్టారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉందని నివేదిక తేల్చింది.తెలంగాణకు భవిష్యత్తులో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని బయటపెట్టారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. రాష్ట్రానికి బీసీ వ్యక్తిని సీఎం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఐదేళ్లు కొనసాగుతారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే తిరుగుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని ఓబీసీ సెల్ కార్యవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు ఆయన.ఈ వ్యవహారంపై మిగతా రాజకీయ పార్టీల్లో చర్చ మొదలైంది. 2014 ఎన్నికల్లో బీసీ వ్యక్తి సీఎం అనే నినాదాన్ని ఎత్తుకుంది టీడీపీ. ఆ సమయంలో టీడీపీకి బాగానే సీట్లు వచ్చాయి. ఇక 2023 నాటికి వద్దాం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నల్గొండలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తి సీఎం అవుతారని చెప్పుకొచ్చారు ఆయన.కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడానికి అప్పట్లో ఈ ఫార్ములాను అమిత్ షా ఉపయోగించారనే ప్రచారం సాగింది. ప్రస్తుతానికి వచ్చేద్దాం.. రాహుల్‌గాంధీ మొదటి నుంచి బీసీ నినాదం ఎత్తుకున్నారు. ఈ విషయంలో బీజేపీ తర్జన భర్జన పడుతోంది. ఏం చెయ్యాలో తికమక పడుతోంది. కనీసం కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లుగా కులగణన చేయడానికి ముందుకు రావడంలేదు.ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ చేసిన కామెంట్స్ బీఆర్ఎస్‌లో అప్పుడే అలజడి మొదలైనట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి బీసీయేనని చెప్పడంతో ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. దీనిపై ఏ ఒక్కరూ నోరు ఎత్తకూడదని సంకేతాలు వెళ్లినట్టు ప్రచారం మొదలైపోయింది.2014 ఎన్నికల్లో తెలంగాణ వస్తే దళితుడ్ని సీఎం చేస్తామని కేసీఆర్ పదేపదే చెప్పుకొచ్చారు. గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో బీసీ, మహిళలకు సరైన ప్రాధాన్యత దక్కలేదని చాలామంది నేతల మాట. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్ విసిరిన బీసీ బాణం.. అప్పుడే ఆ పార్టీలో చర్చకు దారితీసిందని సమాచారం. మరి జాతీయ పార్టీల మాదిరిగా బీఆర్ఎస్ పార్టీ కూడా బీసీ నినాదం ఎత్తుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. మొత్తానికి కాంగ్రెస్ ట్రాప్‌లో కారు పడినట్టేనని అంటున్నారు.

# సీఐ బత్తున శ్రీనివాస రావు విధులనుంచి తొలగింపు

నరసరావుపేట: సస్పెన్షన్లో ఉన్న సీఐ బత్తుల శ్రీనివాసరావును విధుల్లోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో రామారావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదులో నిజాలు నిర్ధారణ కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆర్థిక లావాదేవీల విషయంలో రూ.35 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా మోసం చేశారని రామారావు ఫిర్యాదుతో 2021లో గుంటూరు నగరంపాలెం ఠాణాలో శ్రీనివాసరావుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇదే కేసులో ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నారు. ఇతనిపై నగరంపాలెంలో మూడు, అరండల్పేట్లో ఒకటి, విశాఖపట్నం, తెనాలిలో పలు చీటింగ్ కేసులున్నాయి. గురజాల మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు కోడలు బస్సులో వెళ్తుండగా ఆమె బంగారం చోరీ అయింది. ఆ కేసు దర్యాప్తులో కూడా చేతివాటం చూపినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కొన్నాళ్లు రాజుపాలెంలో ఐస్క్రీం వ్యాపారం చేసి ఒకరిని మోసగించారు. విశాఖపట్నంలో విశ్రాంత ఆర్మీ అధికారికి రూ.35 లక్షలు మేర మోసం చేశారు. ఈయన స్వస్థలం ప్రకాశం జిల్లా పోతవరం గ్రామం. గుంటూరు విద్యానగర్లో స్థిరపడ్డారు. తొలుత నకరికల్లు, పెదకూరపాడు, ఈపూరు, పిడుగురాళ్ల, నరసరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. తర్వాత పదోన్నతిపై నరసరావుపేట, గుంటూరులో సీఐగా చేశారు.

## బ్రిడ్జిపై నుంచి పడిపోయిన కంటైనర్ లారీ

కడప డ్రైవర్ నిద్రమత్తులో వుండడంతో కంటైనర్ లారీ అదుపుతప్పి గోటూరు బ్రిడ్జి పైనుంచి కిందకి పడిపోయింది. మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన కంటైనర్ లారీ చెన్నై నుంచి బాంబేకి వెళ్తుండగా ల్లా వల్లూరు మండల పరిధిలోని గోటూరు గ్రామం జాతీయ రహదారిలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో.. బ్రిడ్జిపై నుంచి శుక్రవారం తెల్లవారుజామున 5:30 కి అదుపుతప్పి కింద పడడం జరిగింది. కంటైనర్ లారీలో డ్రైవర్ శివానంద సంజయ్(28), క్లీనర్ సంతోష్ లు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయాలైన డ్రైవర్, క్లీనర్ ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించి విచారణ చేపట్టారు..

# అందుబాటులోకి మరో వెటర్నరీ వ్యాక్సిన్ సెంటర్

**నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21 తెలంగాణలో భారీ వెటర్నరీ వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ అందుబాటులోకి రానుంది. దేశంలోనే అతి పెద్దదిగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయింది. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లిలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో రూ.300 కోట్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ మేరకు తెలంగాణ పశుసంవర్ధక శాఖ ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తర్వాత.. దీని ఏర్పాటు కార్యాచరణ ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం హైదరాబాద్ శాంతినగర్‌లోని పశుసంవర్ధక శాఖ సముదాయంలో టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ ఉంది. ఇది పశువుల ఆరోగ్యంపై రీసెర్చ్, వ్యాధుల నిర్ధారణ, వ్యాక్సిన్ ఉత్పత్తి తదితర సేవలను అందిస్తోంది. గోట్‌ఫాక్స్‌తోపాటుగా మరో ఆరు రకాల వ్యాక్సిన్‌ను ఈ సెంటర్‌లో ఉత్పత్తి చేస్తున్నారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ సహా మరో 14 రాష్ట్రాలకు టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ నుంచే వ్యాక్సిన్లు సరఫరా చేస్తున్నారు. దీంతో టీకాల ఉత్పత్తిని పెంచటంతో పాటుగా.. కొత్త టీకాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కొత్తగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. అందుకు అవసరమైన భూమి కోసం పలు ప్రాంతాలను సైతం పరిశీలించారు. హైదరాబాద్ శివారు మామిడిపల్లిని ఎంపికి చేసి డీపీఆర్ రూపకల్పనకు ఆదేశాలిచ్చారు.దేశంలో ప్రస్తుతం నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఈక్విన్స్, ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ ఉన్నాయి. ఈ సెంటర్ల కంటే భారీ సామర్థ్యం, అధునాతన వసతులు, టెక్నాలజీతో హైదరాబాద్‌లో పశువైద్య వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ నిర్మించనున్నారు. ఇందులో బ్యాక్టీరియల్, వైరల్ వ్యాక్సిన్ ప్రొడక్షన్ ప్లాంట్లు, యానిమల్ బ్రీడింగ్ సెంటర్, ఈటీపీ, క్వాలిటీ కంట్రోల్, యానిమల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, ఆర్అండ్‌డీ, రా మెటీరియల్, ఫినిష్డ్ స్టోర్స్, ప్యాకేజింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించనున్నారు. రీసెర్చ్ చేసేందుకు ఏకంగా రూ.100 కోట్లతో అధునాతన యంత్రాలను కూడా ఏర్పాట చేయనున్నారు. ప్రతి యూనిట్‌కు నలుగురు చొప్పున వెటర్నరీ నిపుణులను

# మరో 2 నెలలు కాళేశ్వరం కమిషన్ పొడిగింపు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21 కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యతా లోపాలు, అవినీతి తదితర అంశాలపై విచారిస్తోన్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువు మరో రెండు నెలలు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటు, లోపాలు,అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణ పూర్తికాకపోవడంతో ప్రభుత్వం మరోసారి గడువును పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్‌ఈలను విచారించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది. కాంట్రాక్ట్‌ఏజెన్సీలు, సబ్ కాంట్రాక్ట్ సంస్థలూ విచారణకు రావాల్సి ఉండడంతో మరోసారి గడువు పొడిగించారు.కాళేశ్వరం కమిషన్ గడువును ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పొడిగించింది. కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు తొలుత జూన్ 30 వరకు గడువు ఇచ్చారు. ఆ టైంలోగా నివేదికను సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ, విచారించాల్సిన అధికారులు ఎక్కువ మంది ఉండడం, ప్రాజెక్టులో చాలా వరకు సాంకేతికాంశాలు ముడిపడి ఉండడంతో విచారణ పూర్తి కాలేదు. తొలుత 60 మంది వరకు రిటైర్డ్, ప్రస్తుత ఇంజనీర్లను పిలిచిన కమిషన్.. వారి నుంచి వివరాలు సేకరించి అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది.ఆ విచారణను కొనసాగించాల్సి రావడంతో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించారు. దీంతో రెండో దశలో రిటైర్డ్ ఐఏఎస్లను కమిషన్ విచారణకు పిలిచింది. అప్పటికే టెక్నికల్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, విజిలెన్స్ రిపోర్టు రెడీ కాకపోవడం, ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆలస్యమవడం వంటి కారణాలతో గడువును అక్టోబర్ 31 వరకు పొడిగించారు. ఈ దశలో ఓపెన్ కోర్టు ద్వారా దాదాపు 30 మంది అధికారులను కమిషన్ విచారించింది. ఐఏఎస్లు పలు డాక్యుమెంట్లను సమర్పించకపోవడం, వారిని ఓపెన్ కోర్టులో విచారించాల్సి ఉండడంతో మరోసారి గడువును పొడిగించాల్సి వచ్చింది.

# కన్నీరు తెప్పిస్తున్న రామలింగం ఉదంతం

**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21,మేడిగడ్డ కుంగుబాటుకు గురికావడాన్ని ఆయన సహించలేకపోయారు. అందువల్లే కెసిఆర్ కు, హరీష్ రావుకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తున్నారు. అటువంటి వ్యక్తి ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు ఆయనను కత్తులతో పొడిచి అంతమొందించారు. ఈ ఘటనపై అతని కుటుంబీకులు ఆందోళనకు దిగారు.. భూపాలపల్లి జిల్లా చెందిన రాజలింగమూర్తి సామాజిక కార్యకర్తగా పనిచేస్తుంటాడు. సమాజ హితం అంటే అందరికి చాలా ఇష్టం. అయితే అటువంటి వ్యక్తి భూపాలపల్లి జిల్లాలో బుధవారం రాత్రి అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. మేడిగడ్డ కుంగుబాటుకు గురైనప్పుడు కోర్టులో కేసు వేసింది ఇతనే. బహుశా రాష్ట్రంలో ఎవరు కూడా ఈ విషయంపై దృష్టి సారించనప్పుడు.. ఇతడే ప్రత్యేకంగా చొరవ తీసుకొని.. కీలక ఆధారాలతో కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. కెసిఆర్, హరీష్ రావును ప్రతివాదులుగా పేర్కొన్నాడు. అయితే అటువంటి రాజలింగ మూర్తిని ప్రత్యర్థులు దారుణంగా చంపేశారు. కత్తులు, గొడ్డళ్లతో నరికి అంతమొందించారు. అయితే రాజలింగమూర్తి పై గతంలో వివాదాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని పోలీసులు అంటున్నారు. కాలేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ కుంగి పోవడానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కారణమని రాజలింగ మూర్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కేసీఆర్, హరీష్ రావు కు కోర్టు నోటీసులు అందించింది. రాజలింగమూర్తి భూపాలపల్లి జిల్లాలో ఉన్న అనేక వివాదాలలో జోక్యం చేసుకునేవారని తెలుస్తోంది. బుధవారం రాత్రి 7:30 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు కత్తులతో, ఇతర మారణాయుధాలతో రాజలింగమూర్తిని హత్య చేశారని తెలుస్తోంది.. హత్యకు గురైన రాజలింగమూర్తి భార్య గతంలో భారత రాష్ట్ర సమితి తరఫున వార్డ్ కౌన్సిలర్ గా గెలిచారు. 2019లో జరిగిన పురపాలక ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె భారత రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసి కౌన్సిలర్ గా గెలిచారు. అయితే ఆమె గెలిచిన కొద్ది నెలలకే భారత రాష్ట్ర సమితి నుంచి బహిష్కరించారు..రాజలింగమూర్తి బుధవారం తన స్వగ్రామమైన జంగేడు శివారు ప్రాంతమైన పకీరు గడ్డలో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్ళాడు. అక్కడినుంచి తిరిగి తన ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా.. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డును అతడు దాటుతుండగా దుండగులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురైదుగురు పాల్గొన్నారు. వారంతా కూడా మంకీ క్యాప్ లు ధరించారు. ఒకసారిగా కత్తులతో, మారణాయుధాలతో నరికారు. రాజలింగమూర్తికి తలకు బలమైన గాయాలయ్యాయి. ఉదరం నుంచి అంతర్గత అవయవాలు బయటికి వచ్చాయి. స్థానికులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అయితే ఆసుపత్రికి తీసుకెళు ండగానే అతడు కన్నుమూశాడు. రాజలింగమూర్తి వరంగల్ నగరానికి చెందిన ఓ న్యాయమూర్తి ద్వారా భూ వివాదాలను పరిష్కరించే వాడని తెలుస్తోంది.


అయితే అతడిపై అనేక కేసులు ఉన్నాయని సమాచారం. అంతేకాదు సింగరేణి తవ్వుతున్న ఓపెన్ కాస్ట్ గనుల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని భావించి.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కూడా రాజలింగమూర్తి ఫిర్యాదు చేశాడు. మరోవైపు రాజలింగమూర్తి హత్యకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర చంద్రయ్య, వార్డ్ మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని అతని భార్య సరళ ఆరోపించింది. రాజలింగమూర్తి హత్యకు గురైన అనంతరం.. భూపాలపల్లి లోని అంబేద్కర్ కూడలిలో జాతీయ రహదారిపై సరళ కుటుంబ సభ్యులతో ఆందోళన చేసింది. పోలీసులు కల్పించుకొని.. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆమె తన ఆందోళన విరమించింది. మరోవైపు నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# హైడ్రా పోలీస్ స్టేషన్ రెడీ


**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 21, హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హైడ్రా పేరు వింటేనే అక్రమదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హైడ్రాకు ప్రభుత్వం రోజురోజుకీ మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆర్థికంగా ప్రభుత్వం ఫుల్ సపోర్టు చేస్తోంది. గతంలో హైడ్రాకు పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక హైడ్రాకు మరింత బలం చేకూరనుంది.మార్చి మొదటి వారంలో హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రకాల పనులు ఫిబ్రవరి చివరి వారంలోగా పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో కావాల్సిన సిబ్బంది గురించి కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.హైడ్రాకు ఒక పోలీస్ స్టేషనే కాక వెబ్ సైట్, మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి రానున్నాయి. హైడ్రాకు సంబంధించిన వెబ్ సైట్ , మొబైల్ యాప్ కూడా రూపొందించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మొబైల్ యాప్ లో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ల వివరాలను తెలియజేయనున్నారు. దీంతో భాగ్యనగర వాసులకు ఎలాంటి స్థలం కొనాలో ఈజీగా తెలుసుకోవచ్చు. ఎక్కడ ల్యాండ్ కొనకూడదో తెలుసుకోవచ్చు. హైడ్రా పోలీస్ స్టేషన్, వెబ్ సైట్, యాప్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. మార్చి ఫస్ట్ వీక్ లో ఈ మూడు అందుబాటులోకి రానున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.హైడ్రా ప్రధాన కార్యాలయానికి పైగా ప్యాలెస్ ను కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ భవంతికి సంబంధించిన మరమ్మతులను హెచ్ఎండీఏ చేపడుతోంది. పైగా ప్యాలెస్ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నిల్ కూడా ఇచ్చింది. అయితే, ఈ మరమ్మతుల పనులు అన్నీ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అలాగే రీజనల్ అఫీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు.భాగ్యనగరానికి సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని బుద్ధ భవన్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాచకొండకు సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని తార్నాకలోని పాత హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని నానక్ రాం గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వీటి పనులు ప్రారంభమయ్యాయి.

# నలుగురు స్టూడెంట్స్ మిస్సింగ్









**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**అంబర్ పేట్ లో నలుగురు విద్యార్థులు మిస్సింగ్ అయ్యారు. ప్రేమ్ నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు, పరీక్షలో కాపీ కొడుతుండగా దొరికిపోయారు. తల్లిదండ్రులకు చెప్తానని టీచర్లు అనడంతో సాయంత్రం ఇంటికి వచ్చి డ్రెస్ మార్చుకొని ఇంట్లో నుంచి స్టూడెంట్స్ వెళ్లిపోయారు. కనిపించిన నికిత్, హర్ష, అజ్మత్, నితీష్ సికింద్రాబాద్ లోని సీసీటీవీలో కనిపించారు. పోలీసులు సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా వారి ఆచూకీ కోసం

# కారు ను డీ కొన్న ట్రావెల్స్ బస్సు. బాలిక మృతి , ముగ్గురికి గాయాలు.



తిరుపతి కారు ను ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బాలిక మృతి చెందింది. ముగ్గురికి గాయాలు అయ్యాయి. నాయుడుపేట- పూతలపట్టు ప్రధాన రహదారిలోని ఆర్ సి పురం జంక్షన్ వద్ద ఘటన జరిగింది. కదిరికి చెందిన వేణుగోపాల్, అతడి భార్య అశ్విని, కుమార్తె హరిప్రియ, మరొకరు కారులో ప్రయాణం చేస్తున్నారు. శ్రీకాళహస్తి దైవ దర్శనం చేసుకున్న కుటుంబ సభ్యులు తిరుమల వెళుతుండగా ఆర్ సి పురం జంక్షన్ వద్ద మలుపు తీసుకుంటుండంగా బెంగళూరు నుండి తిరుపతికి వస్తున్న ట్రావెల్స్ బస్సు అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటనలో హరిప్రియ (4) అక్కడకక్కడే మృతి చెందింది. కళ్ళ ఎదుటే కూతురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు. రక్త గాయాలతో బోరున విలపించారు.

# మహిళలు స్వయం ఉపాధి పొందాలి.. -లహరి డిజైనర్ సంధ్య



**కమాన్ పూర్ ప్రజాబలం ప్రతినిధి:** మహిళలు స్వయం ఉపాధి పొందాలని లహరి డిజైనర్ బోటిక్(పెద్దపల్లి) ప్రొప్రైటర్ పోలు సంధ్య అన్నారు.రామగిరి మండలం కల్వచర్ల లో ఆర్.ఎస్.కే ఆపన్న హస్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా శిబిరంలో శిక్షణ తీసుకున్న మహిళలకు ఎన్. ఎ.సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా గురువారం రెండవ రోజు పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలన్నారు.ఎవరు ఊహించని విధంగా గొప్ప ఆలోచనతో ఎన్ని కోట్లు ఉన్నా సరే ఎవరు ధైర్యం చేయలేని విధంగా రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఆర్.ఎస్.కె ఆపన్న హస్తం అనే స్వచ్ఛంద సంస్థ నిర్మించి దాని ద్వారా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, అన్నదానాలు,ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయాలు,ఆలయాలకు విరాళాలు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు.ఐనప్పటికీ తన గ్రామంలోని నిరుద్యోగ యువతుల కోసం,ఆడబిడ్డల కోసం వారు స్వయం ఉపాధి కల్పించుకునే విధంగా వారి కాళ్ల మీద వాళ్లు నిలబడాలనితన సొంత ఖర్చుతో మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి,ట్రైనర్‌కు వేతనాలు చెల్లిస్తూ శిక్షణ పూర్తయ్యి ఎన్. ఎ. సి సంస్థ ద్వారా సర్టిఫికెట్లు అందే వరకు కూడా ప్రతిరోజు భోజనం పెడుతూ,ఇంకా తన గ్రామంలోని మహిళలకు ఏదో చేయాలని పరితపిస్తున్న రేండ్ల దంపతులను ఈ సందర్భంగా అభినందించారు.కాగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణ తీసుకొని పరీక్షలు నిర్వహించి మహిళలకు విలువైన సర్టిఫికెట్లు అందజేయడం ద్వారా మహిళలు తాము ఎంచుకున్న కుట్టుమిషన్ రంగంలో ఆర్థిక పరంగా రాణించడానికి అవకాశం ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో రత్నాపూర్ తాజామాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి

## రాష్ట్రానికి మంచి రోజులు

విజయవాడ గత ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ (ంఖూ) ఛైర్మన్ మన్నవ మోహన కృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. సమర్థవంతమైన ప్రభుత్వం అధికారంలో ఉండడంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఈ దశలోనే రాష్ట్రాభివృద్ధికి ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐ) సాయం చేయాలని కోరిన మన్నవ మోహన కృష్ణ.. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడుకు మంచి విజన్ ఉందని, ఆయన బ్రాండ్ చూసే చాలా సంస్థలు రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవల్ని అందించేందుకు కార్యచరణ ప్రారంభించామని తెలిపిన మోహన కృష్ణ.. రానున్న రోజుల్లో ఇలాంటి మరిన్న మార్పులు చూస్తారని హామీ ఇచ్చారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం ఎప్పుడూ ముందుంటుందని తెలిపిన ఆయన.. చంద్రబాబు కారణంగా రాష్ట్రం నుంచి ఎంతో మంది ఐటీ నిపుణులు తయారయ్యారని గుర్తు చేశారు. అందులో చాలా మంది వ్యాపారాలు ప్రారంభించి, లక్షల మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకున్నారని అన్నారు. అందుకే.. విదేశాల్లోని దేశీయ ఐటీ నిపుణులు, ఇతర రంగాల్లోని నిపుణులు, పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అద్భుతమైన ప్రగతి సాధించేందుకు ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ ప్రగతి చాలా కాలం కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన మన్నవ మోహన కృష్ణ.. ఎన్ఆర్ఐ లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్ యూఐడిఏఐ డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాల ను తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 5 నుంచి 15 సంవత్సరాల లోపు గల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. 18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధిం చి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం క్యాంపులు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న కుమారి, ఎల్ డి ఎం వెంకటేష్, సీఐ ప్రవీణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సర్వీసుల మంజూరు వేగవంతం

## పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవ రావు



**పెద్దపల్లి ప్రజాబలం ప్రతినిధి:** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తృత పరిచామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంకాటి మాధవ రావు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కార్యాలయం నుండి టోల్ ఫ్రీ సేవలు నిర్వహిస్తున్నామని జిల్లా విద్యుత్ వినియోగదారులు ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. సాంకేతికతను జోడించి, సిబ్బందిని పెంచి టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1912 ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై ముద్రిస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి విస్తృతంగా ఈ నంబర్ ను తీసుకువెళ్తున్నామ ని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గు లు ఉన్న, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరుకు సంబంధించిన పేరు మార్పు, క్యాటగిరి మార్పు,లోడ్ మార్పు తదితర సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందాలని కోరారు. విద్యుత్ వినియోగదారుడు ముందుగా 1912 కు ఫోన్ చేయగానే అట్టి ఫిర్యాదును స్వీకరించి, స్వీకరించిన ఫిర్యాదును నమోదు చేసి, నమోదు తాలూకు సమాచారాన్ని సంబంధిత అధికారికి వెళు

## కొత్తగా అందుబాటులోకి హెచ్బీఎటీ చికిత్స

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ నగరంలోని వైద్య చికిత్సల్లో ఇదో సరికొత్త విప్లవం. నగరంలో ఇన్నాళ్లుగా అందుబాటులో లేని హైపర్బేరిక్ ఆక్సిజన్ థెరపీ (హెచ్బీఓటీ) సాయంతో 20 మందికి రాస్ మెడికల్ ఫిట్నెస్ సెంటర్ విజయవంతంగా చికిత్స అందించింది. హెచ్బ బి ఓటీ అనేది ఒక నాన్ ఇన్వేజివ్ థెరపీ. ఇందులో ఆరోగ్యం కావాలనుకునేవారు ప్రెషరైజ్డ్ ఛాంబర్లో 100శాతం స్వచ్ఛమైన ఆక్సిజన్ పీల్చుకుంటారు. దీనివల్ల శరీరం ఆక్సిజన్ ను మరింత మెరుగ్గా స్వీకరిస్తుంది. ఈ ప్రక్రియ సెల్యులార్ మరమ్మతును వేగవంతం చేస్తుంది. యాంటీ ఏజింగ్ ప్రయోజనాలను ప్రోత్సహిస్తుంది. నాడీ, జీవక్రియ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, మంటలను తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇలా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ చికిత్సను ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణులు, అథ్లెట్లు, వెల్నెస్ ఔత్సాహికులు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా దాని ప్రయోజనాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఈసందర్భంగా ఫిజికల్ థెరపిస్ట్ సయ్యద్ ఖలీల్ మాట్లాడుతూ... తాము హైదరాబాద్లో మొట్టమొదటి హెచ్బిఓటి (హైపర్బారిక్ ఆక్సిజన్ థెరపీ) ఛాంబర్ను పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తి గా, ఆరోగ్య పునరుద్ధరణ, యాంటీ -ఏజింగ్ పరిష్కారాలను విప్లవాత్మకంగా మార్చుతోందన్నారు. ఈ అత్యాధునిక చికిత్స ఆక్సిజన్ శోషణను పెంచి, మానవ శరీరపు స్వాభావిక నయం చేసే శక్తిని వేగవంతం చేస్తుందన్నారు. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యత పెంపునకు బాహ సే ఇండియా

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నైపుణ్యతకు అద్దంపట్టే బాహ సే ఇండియా 2025 మళ్లీ వచ్చేసింది. సృజనకు పదు సుపెట్టి డిజైను రూపకల్పన చేసి తయారుచేసిన వాహనాలతో రయ్ రయ్ అంటూ దూసుకెళ్లే సమయం మరోసారి రానే వచ్చింది. శ్రీవిష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో సొసైటీ ఆఫ్ ఆటోమోటివ్ ఇంజినీర్స్ (ఎస్ఏఈ) ఆధ్వర్యం లో నేటి నుంచి 25 వరకూ జరిగే బీవీ రాజు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికైంది. నార్త్ జరిగే బహ సే ఇండియా తెలంగాణలో వరుసగా రెండోసారి నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. బేగంపేటలోని హోటల్ టూరిజం ప్లాజాలో బాహ సే ఇండియా నిర్వాహక కమిటీ అధ్యక్షుడు బాలరాజు సుబ్రహ్మణ్యం. కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకూ అన్ని రాష్ట్రాల నుంచి 85 టీమ్లు పోటీ పడనున్నాయి. ఒక్కో టీమ్ లో 20-30 మంది విద్యార్థులు చొప్పున దాదాపు 2,500 మంది హాజరుకానున్నారు. ఎల క్లిక్ వాహనాలు, హైడ్రోజన్, సీఎన్జీ, పెట్రోల్, డీజిల్ ఆధా రీత వాహనాలను తయారుచేసి ప్రతిభను చాటనున్నారు. ఈ సారి ఈ-వాహనాలకు ప్రాధాన్యతనివ్వనున్న నేపథ్యం లో 'ఫ్యూజన్ 4 ఫ్యూచర్' థీమ్ నిర్వహిస్తున్నారు. ఏడాది పొడవునా విద్యార్థులు చేసిన కృషిని ట్రాక్పై పరీక్షించుకోనున్నారు.. దాదాపు 60 ప్రముఖ వాహన కంపెనీల ప్రతిని ధులు హాజరై నైపుణ్యత కలిగిన విద్యార్థులకు ప్లేస్మెంట్ ఇవ్వనున్నారు.

## ఆర్టిజన్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** విద్యుత్తు శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్ లను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ డిమాండ్ చేసింది. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసీ చైర్మెన్ ఈశ్వర్ రావు మాట్లాడుతూ... విద్యుత్ శాఖలో 20 వేల మంది వరకు పనిచేస్తున్న ఆర్టిజన్స్ లను జేఎల్ఎమ్ , సబ్ ఇంజనీర్ , జూనియర్ అసిస్టెంట్ , ఆఫీస్ సబార్డినేనెట్స్ గా కన్వర్షన్ ఇవ్వాలని కోరారు. ఇదే డిమాండ్ తో ఈ నెల 20న చేపట్టిన ఛలో విద్యుత్ సౌధా ను ప్రభుత్వం పోలీసులతో నిర్బంధించి , అరెస్టులు చేశారని విమర్శించారు. ఆర్టిజన్స్ లను కన్వర్షన్ చేయడం వల్ల ఎలాంటి ఆర్థిక భారం ప్రభుత్వం పై పడదన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈతరహాలో వ్యవహరించడం సరికాదన్నారు. ఛలో విద్యుత్ సౌదలో పాల్గొన్న ఉద్యోగులను , విధుల్లోకి తీసుకోడం లేదని... ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే 20 వేల మంది ఆర్టిజన్స్ విధులు బహిష్కరించి రోడ్డెక్కుతారని హెచ్చరించారు

## ప్రియురాలితో వున్న భర్తను పట్టుకున్న భార్య

**సికింద్రాబాద ప్రజాబలం ప్రతినిధి:** జిహెచ్ఎంసిలో అడ్మిన్ లో జాయింట్ కమిషనర్ గా పనిచేస్తున్న జానకిరామ్ ను వేరే మహిళతో ఉండగా భార్య కళ్యాణి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జానకిరామ్ తనకంటే 20 ఏళ్ల చిన్న వయసున్న అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని అక్కడే ఉంటుండగా భార్య కళ్యాణి పట్టుకొని ఇద్దరినీ చితకబాదింది.. గత కొద్ది రోజులుగా వారాసిగూడ లో ఆ అమ్మాయితో జానకిరామ్ వుంటున్నాడు. భర్త రోజుల తరబడి ఇంటికి రాకపోవడంతో ఎక్కడికి వెళుతున్నాడని కళ్యాణి నిఘా పెట్టింది. సికింద్రాబాద్ వారాసిగూడలో అపార్ట్మెంట్లో ఉన్న ఇద్దరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. జానకిరామ్ ఎక్కడ పనిచేసిన అక్కడ ఆఫీసులో ఉన్న అమ్మాయిలతో అక్రమ సంబంధాలు పెట్టుకుంటాడని ఆమె ఆరోపించింది. ఘటన స్థలానికి వారాసిగూడ

## ఇంటర్ పరీక్షలు పక్కడ్బందిగా నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి, ప్రజాబలం ప్రతినిధి:** ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి సూచించారు. ఇంటర్ మీడియట్ పరీక్షలు నిర్వహణపై శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ అధికారి, పోలీస్, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పోస్టల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ విద్యార్థులకు 8 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 1820 మంది, ద్వితీయ సంవత్సరం లో1795 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి, సిట్టింగ్ స్క్వాడ్ 2, జిల్లా పరీక్షల కమిటీ ఒకటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లపై సంబంధిత అధికారులు చెక్ లిస్ట్ ప్రకారం నివేదికలు అందచేయాలని తెలిపారు.

పరీక్షలు ప్రారంభం నుండి పూర్తి అయ్యే వరకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా జరిగేలా చూడాలన్నారు.

పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశ్న, జవాబు పత్రాలను ద్విచక్ర వాహనాలలో తరలించొద్దని భద్రత మధ్య తరలించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయ విద్యుత్ సరఫరా, సురక్షిత మంచినీరు ,అత్యవసర వైద్య చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని మున్సిపల్. కమిషనర్ కు సూచించారు. పరీక్ష కేంద్రాలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్

పరికరాలు, కాలిక్యూలేటర్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదని అన్నారు. విద్యార్థులను నిశిత పరిశీలన తదుపరి మాత్రమే విద్యార్థులను పరీక్ష కేంద్రాలలోనికి అనింతించాలని అన్నారు. తనిఖీకి వచ్చే అధికారులకు కూడా సెల్ ఓపెన్స్ అనుమతి ఉండదని తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని సూచించారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని అన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా. పరీక్ష వ్రాయడానికి అనువైన వాతావరణంతో పాటు

బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంటర్ మీడియట్ అధికారి వెంకన్న, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, ఆర్టీసీ డిఎం ఇందు, డిఎస్పీ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ నుండి డా శ్రీదేవి తదితరులు. పాల్గొన్నారు.

## తాళ్లతో కట్టేసి బూటు కాళ్లతో తన్నుతూ రైతులపై దాడి చేసిన పోలీసులు

## అటవీ భూములను సాగు చేస్తున్నారని దాడి



**జయశంకర్ భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో రైతులు వారి తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూముల్లోకి అటవీ అధికారులు జేసీబీలతో వెళ్లారు. ఇవి అటవీ శాఖ భూములని, ఇందులో సాగు చేయొద్దని బూతులు తిడుతూ రైతులను తాళ్లతో కట్టేసి, బూటు కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడి చేశారని రైతులు ఆరోపించారు.తాత ముత్తాతల నుంచి 11 మంది రైతులం 25 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలిసి కూడా వచ్చి దాడి చేశారని ఆరోపించారు. నిన్న జిల్లా ఆటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి 150 మంది పోలీసులతో వచ్చి తమను బూటు కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు గుద్దారని.. పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మహిళా రైతులు తెలిపారు

## పోలీసు స్టేషన్ లో ప్లే జోన్ ప్రారంభం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సైబరాబాద్ కమిషనరేట్ పరిదిలోని జీడిమెట్ల పియస్ లో ఓ ప్రైవేట్ స్కూల్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన పిల్లల ప్లేజోన్ (ఫీడింగ్ రూం)ను ప్రారంభించారు సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి..ఈ కార్యక్రమంలో బాలనగర్ డిసిపి సురేష్ కుమార్, ఏసిపి హనుమంతు, సిఐ గడ్డం మల్లేష్ తో పాటు జీడిమెట్ల సిబ్బంది పాల్గొన్నారు.పియస్ కి వచ్చే తల్లులకు,భార్యభర్తల తగాదాల్లో పియస్ కి వచ్చే పిల్లలతో పాటు పియస్ సిబ్బంది పిలల్లకు ఈ ప్లే జోన్ ఎంతో ఉపయోగపడుతుందని వచ్చే రోజుల్లో ఇలాంటి జోన్ లను మరిన్ని పియస్ లో విస్తరిస్తామని



### ఎలాంటి మార్పు లేని తెలంగాణ పాలన

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మెదక్ సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు అయన మెదక్ పట్టణంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మండిపడ్డారు.

దశ, దిశను సూచించే ఎన్నికలు..

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ లో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో జరిగిన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొని ప్రసంగిస్తూ బీఆర్ ఎస్, కాంగ్రెస్ విధానాలను తూలనాడారు. మేధావులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో చతికిలపడిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి రూ. 4వేలు, మహిళలకు రూ. 2500, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని కేంద్రమంత్రి విమర్శించారు.

# కీ. శే. చిన్నారి చిత్తారు గీతాన్ష్ కు మెతుకు వేయు కార్యక్రమం లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాబలం)**ఖమ్మం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణ మనవడు చి. గీతాన్ష్ ఐదు రోజుల క్రిందట అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆ చిన్నారికి ఈరోజు మెతుకు వేయు కార్యక్రమం వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తార సింహాద్రి యాదవ్ పాల్గొని చి. గీతాన్ష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చిన్నపసి వయసులోనే కేవలం నాలుగేళ్ల ప్రాయంలో దురదృష్టవశాత్తు నూరేళ్లు నిండటం చాలా దురదృష్టకరమని, కుటుంబం యొక్క బాధ చాలా విషాదకరమని, ఆ లోటును ఎవరు పూడ్చలేరని విచారం వ్యక్తం చేశారు. కల్లాకపటం తెలియని ఆ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు చిట్టెమ్మ, పుచ్చకాయల కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, పుచ్చకాయల కోటయ్య పురం అంజన్ కుమార్, మూడుముంతల గంగరాజు బందారు ప్రభాకర్ సిరిపరపు ప్రభాకర్, శీలం పుల్లయ్య, సింగం వెంకన్న మరియు యాదవ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠాశాలల్లో ఎ ఐ సేవలు



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 21:** ఎఫ్ ఎల్ ఎన్ ఫండమెంటల్ లిటరసీ మరియు న్యూమరసి ( ప్రాథమిక స్థాయి విద్యార్థులకు భాషా గణిత సామర్థ్యాల సాధన) కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ల ద్వారా పైలెట్ ప్రాజెక్టు చేపట్టడం కొరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా వీడియో కాన్ఫరెన్స్.

శుక్రవారం పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా రాష్ట్రంలోని ఎంపిక కాబడిన 6 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి ఐ.విజయ్ కుమారి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో చేపట్టనున్న ఈ పైలెట్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్లను మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అందజేసే ఎఫ్ ఎల్ ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా, పాఠశాలలో భాషా గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేకంగా గుర్తించి ఈ ప్రత్యేకమైన టూల్ ద్వారా విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఈ పైలెట్ ప్రాజెక్టు విజయవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కంప్యూటర్ లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో వెంటనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, మరికొన్ని పాఠశాలల్లో కూడా మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని వివరించారు.

# అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసిన

## హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ బృందం



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 21 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఎండీ డి ఎం (కార్డియాలజీ) డాక్టర్ రవికాంత్ మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన బేతల సుమిత్ర వయసు 64 సంవత్సరాలు 2/7/2023 న గుండెకు సంబంధించిన వ్యాధితో క్రిటికల్ పరిస్థితిలో యశోద హాస్పిటల్ లో అడ్మిట్ అయింది అరుదైన గుండె ఆపరేషన్ చికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడమని పేర్కొన్నారు . గుండె వ్యాధుల విషయంలో ఇక నో టెన్షన్ 17 ఏండ్ల పాటు యశోదా ఆస్పత్రిలో గుండె వైద్యునిగా సుదీర్ఘ అనుభవంతో ప్రపంచ స్థాయి ప్రమాణాల తో వైద్య సదుపాయాలు తో గుండె జబ్బులతో బాధపడేవారు ఇక ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యం నిమిత్తం హైదరాబాద్ చైన్నె విజయవాడ బెంగళూరు వంటి ప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పనిలేదని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 17 ఏండ్ల పాటు హైదరాబాద్ లోని యశోదా ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ సేవలు అందిస్తూ ఎంతో మంది ప్రాణాలు కాపాడుతూ ముందుకెళ్తున్నాను తెలిపారు గుండె సంబంధిత వ్యాధులను నయం చేసేందుకు అత్యాధుని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని కరోనరీ యాంజియోగ్రామ్ యాంజియోప్లాస్టీ వంటి అదునాతన పద్దతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు కాంప్లెక్స్ యాంజియోప్లాస్టీలో ప్రధానంగా కాల్షియం రాయి వలె ఉన్న చోట ఆర్టిటాల్ ఎతరెక్టమీ రోటాబ్లేషన్ , ఇంట్రావెస్క్యూలార్ లిత్రెప్సి వంటి పద్దతులను అవలంభించి కాల్షియం పేరుకుపోయిన చోట చికిత్స చేయడం జరుగుతుందన్నారు వీటితో పాటు వై జంక్షన్ యాంజియోప్లాస్టి లెఫ్ట్ మెయిన్ యాంజియోప్లాస్టి వంటివి సైతం అందుబాటులో ఉన్నాయి పేస్ మేకర్ , ఏఐసిడి ఇంప్లాంట్స్ సిఆర్టి%-%డి ఇంప్లాంట్స్తో పాటు ఓసిటి గైడెడ్ వంటి అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడమే కాకుండా సుదీర్ఘ అనుభవంతో వీటిని చేయడం జరుగుతుందన్నారు . రాబోవు కాలంలో ఇదే విధంగా తమ సేవలు కొనసాగుతాయని అన్నారు ప్రభుత్వ కల్పించే హెల్త్ రియబర్స్మెంట్తో పాటు హెల్త్ ఇన్సూరెన్సు ద్వారా కూడా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు

# మాజీ ఎమ్మెల్యే ఓదెలు ను పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 21** :సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు ని శుక్రవారం చెన్నూరు శాసనసభ్యులు డా. జి.వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ నడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 21:** శుక్రవారం షామీర్పేట్ తహసిల్దార్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు తాసిల్దార్ యాదిరెడ్డి రికార్డుల వివరాలను అదనపు కలెక్టర్ కు వివరించారు అనంతరం అదనపు కలెక్టర్ రికార్డ్ రూమ్ లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఈడీఎం శ్రవణ్ డిప్యూటీ తాసిల్దార్ సంయుక్త తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

## హర్షం వ్యక్తం చేసిన బిల్డర్స్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 21 (ప్రజాబలం)** ఖమ్మం మీడియా సమావేశం %uజు% రెడ్డి ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు ఖమ్మం రూరల్ లొ సమావేశము జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలు గా రియల్ ఎస్టేట్ కుంటుపడింది బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను చాలా ఇబ్బందులకపాలు చేసింది అలాగే నిర్మాణరంగం వారు ఇబ్బందులు పడ్డారు ఇలాంటి సమయం లో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్న ఎన్నికల ముందు రోజు మాకు మాట ఇచ్చారు ఇచ్చిన మాటకు ఈరోజు రియల్ ఎస్టేట్ కు జీవం పోశారు. అంతమాత్రమే కాదు 25 శాతం రిబేటు తో రెగ్యులర్ చేసుకుంటానికి అవకాశం ఇచ్చారు 2020 ఆగస్టు 28 వరకు రిజిస్ట్రేషన్ అయ్యిన ప్లాట్ లు ఎల్ ఆర్ ఎస్ కింద రెగ్యులర్ చేసుకోమని చెప్పిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం మళ్లీ చేయద్దు అని మెమో రూపేణ ఆపి సుప్రీం కోర్టుకు వెళ్లింది ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేసింది ఎల్ఆర్ఎస్ రూపేణా ఆనాటి ప్రభుత్వం 25 లక్షల అప్లికేషన్ ద్వారా నాటి మంత్రి కేటీఆర్ 1200 కోట్లు వసూలు చేశారు గత ప్రభుత్వం ఇచ్చిన జీవో ద్వారా మేము రిజిస్ట్రేషన్ చేసుకుంటుంటే ఒక మెమో విడుదల చేసింది





ఆపమని మా బిల్డర్స్ అసోసియేషన్ హైకోర్టు కు వెళ్లి స్టే తెచ్చుకుంటే వాళ్ళు సుప్రీంకోర్టు కు వెళ్లి ఆపారు మా ఇబ్బందుల ను గుర్తించిన శ్రీమన్నకు ఈ రోజు పాలాభిషేకం చేసాము అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి ధన్యవాదము లు తెలుపుతున్నాము ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్ గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్ క్రెడాయ్ అధ్యక్షులు బండి జయకిశోర్ కలీల్ బాయ్, లక్మణ్ నాయక్ షేక్ ఖాసీం తదితరులు రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నుంచి బానోతు సత్యనారాయణ తదితరులు రియల్ ఎస్టేట్ మరియు బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు


# కెసిఆర్ పగటి కలలు కంటున్నారు హాఫిజ్ మొల్సాబ్.



మెదక్ ప్రజాబలం ప్రతినిధి: రాష్ట్రము లొ మళ్ళీ అధికారం లోకి వస్తా నని కెసిఆర్ పగటి కలలు కంటున్నారని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ అన్నారు, 14నెలలు గా ఆజ్ఞతం లొ ఉన్న ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎలా కనబడుతుందని ప్రశ్నించారు, కెసిఆర్ కు ఎన్నికల అప్పుడే మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారు, ప్రజలు కష్ట పడి ప్రతి పక్షం లొ కూర్చోబెడితే ప్రజా తీర్పును గౌరవించ లేదు, అసెంబ్లీ వైపు రాలేదు అని విమర్శించరు.

# ఈ నెల 22న తూప్రాన్ లో ఉచిత వైద్య శిబిరం

## రీఎక్స్ పర్ట్ మరియు మెడ్ వన్ సూపర్ స్పెషాలిటీ నిష్ణాతులైన వైద్యులచే




**తూప్రాన్, ఫిబ్రవరి,21. ప్రాజబలం ప్రతినిధి.** తూప్రాన్ పట్టణంలోని శ్రీనివాస్ నర్సింగ్ హెూం ఎదురుగా హెచ్.పి పెట్రోల్ పంపు వద్ద ఫిబ్రవరి 22 శనివారం ఉదయం రీఎక్స్ పర్ట్, మెడ్ వన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన నిష్ణాతులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్యాంప్ మేనేజర్ డాక్టర్ ఆనంద్ తెలిపారు. సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు ప్రస్తుతం తూప్రాన్ లో అందరికి అందుబాటులోకి తెచ్చి మెరుగైన వైద్య సేవలు అందించే సదుద్దేశంతో తూప్రాన్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి సదవకాశం ను తూప్రాన్ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పేద విద్యార్థినిని అభినందించిన బంధు సొసైటీ నాయకులు



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/ కొండాపూర్ మండలం చెర్లగొపులారం గ్రామానికి చెందిన స్వర్గీయ దొబ్బల రాజు వినోద దంపతుల పెద్దకుమార్తె దొబ్బల రూప డాక్టర్ అఫ్ ఫార్మసీ ఉత్తమ గ్రేడ్ తో ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా బంధు సొసైటీ సంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులువిద్యార్థిని ఆమె నివాసంలో శాలువాతో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మారుతీ బంధు సొసైటీ నాయకుడు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టాలను లెక్కచేయకుండా పట్టుదలతో చదివి డాక్టర్ అఫ్ ఫార్మసీ పూర్తి చేయడం సంతోషం అన్నారు.వచ్చిన మూలాలను మరువకుండా పెదలకు సేవ చేయాలని సూచించారు. ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు రూపను ఆదర్శంగా తీసుకొని చదవాలన్నారు.లక్ష్యం ఏర్పాటు చేసుకుని కష్ట పడి చదివితే సాధించలేనిది ఏది ఉండదని, సమస్యలు తాత్కాలికం అని వాటిని లెక్కచేయకుండా ముందుకు వెళితే విజయం వరిస్తుందని దానికి నిదర్శనం రూప అని ఎస్సి, ఎస్టీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్ అన్నారు. తమ కూతురును సన్మానం చేయడం పట్ల తల్లి వినోద సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి బియ్యం అందజేసిన కొమ్మిడి రాకేష్ రెడ్డి



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 21 వీణవంక మండలం కోర్కల్ గ్రామనికి చెందిన ఎండి. రిజ్వానా వివాహం ఈనెల 23వ తేదీ ఆదివారం రోజు ఉండగా ఈ వివాహానికి గ్రామంలోని కొంతమంది దాతల సహకారంతో వివాహం చేయనున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు కొమ్మిడి రాకేష్ రెడ్డి కి తెలుపగా తన యువ సైన్యం యువతి కుటుంబానికి 75 కిలోల బియ్యాన్ని అందజేశారు. రిజ్వాన తండ్రి ఇబ్రహీం గత ఐదు సంవత్సరాల క్రితం చనిపోయాడు.పేదరికంలో కుటుంబం జీవనం సాగిస్తున్నారు ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్ కుమార్, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, రామ్ గోపాల్ రెడ్డి, మర్రి కుమార్, పల్లెర్ల కిరణ్, మద్దుల ప్రశాంత్,విద్యాసాగర్, చిలివేరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులను ఓటు అడిగే హక్కు బిజెపి పార్టీకి లేదు

## - సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి




రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిబ్రవరి 21 (ప్రజాబలం ప్రతినిధి)ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులను ఓటు అడిగే హక్కు బిజెపి పార్టీకి లేదని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని ఆర్ఎంపి భవనంలో ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ టౌన్ అధ్యక్షుడు కుడిక్యాల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి పార్టీ ఎన్నికల ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు,15 లక్షల రూపాయల అకౌంట్లో వేస్తామన్నారు, బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది 22 కోట్లు ఉద్యోగాలు రావాలి మన తెలంగాణ వాటా 30- 40 లక్షల ఉద్యోగాలు రావాలి వచ్చినాయా నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చి ఒక్క హామీని కూడా అమలు పరచలేదని విమర్శించారు. బీఆర్ఎస్ తమ పార్టీ ఉనికిని కోల్పోయిందని ఈ ఎమ్మెల్సీ లో పోటీకి దూరంగా ఉండి బిజెపికి మద్దతిస్తుందని ఆయన విమర్శించాడు. సిద్దిపేట నిజాంబాద్ కరీంనగర్ బీఆర్ఎస్ కు మంచి పట్టున్న ప్రాంతాలు ఆయన ఎమ్మెల్సీకి దూరంగా ఉండడానికి కారణం పార్టీ ఉనికి లేదని అర్థమవుతుంది. బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పైన విమర్శించడం సరైంది కాదని ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా ముఖ్య నాయకుల ఫోటోలు పార్టీ గుర్తులు కనబడకుండా కవర్ చేస్తారని ఆ విషయం కూడా అర్థం కాదా అని బి ఆర్ ఎస్ పార్టీని దుయ్యబట్టారు, నిన్న జరిగిన కరీంనగర్ డైరీ మూసివేత పైన ఆయన స్పందిస్తూ దానికి ఎలాంటి లైసెన్సులు లేవని ఫైర్ సేఫ్టీ, అనేక లైసెన్స్ లేవని అందుకే మూసి వేయడం జరిగిందని, పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా కొన్ని రోజులు వ్యవధి ఇస్తూ తిరిగి తెరిపించామని అన్నారు కలెక్టర్ తన ఉద్యోగాన్ని సరైన విధంగా పనిచేస్తున్నాడని పాల కేంద్రంలో ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యులు వహిస్తారని ఇన్ని రోజులు ఏ లైసెన్సు లేకుండా నడిచింది అని అన్నారు. బడ్జెట్లో సగం డబ్బులు వడ్డీలే కడుతున్నామని ఆయన అన్నారు మిగిలిన డబ్బులతో మేము ఇచ్చిన హామీలు ,పథకాలు నెరవేరుస్తున్నామని ఆయన చెప్పారు. గత ఎమ్మెల్యే ఎలక్షన్లో ఒక సిరిసిల్ల పట్టణం తప్ప మిగిలిన అన్ని గ్రామాలలో అధిక ఓట్లు వచ్చాయని ఆయన గుర్తు చేశారు . అయినా కాంగ్రెస్ పార్టీ మీ వెంట ఉంటదని ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి ,నళినికాంత్ , గౌతమ్ , శ్రీనివాస్ ఆర్ఎంపీ పిఎంపీ జిల్లా అధ్యక్షుడు దాసి రాజమల్లు ఆర్ఎంపి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డాక్టర్ అంత్యక్రియలు

కుత్బుల్లాపూర్ కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలోని తుంగభద్ర నది లో నగరానికి చెందిన యువ వైద్యురాలు మృతిచెందింది..కుత్బుల్లాపూర్ దూలపల్లి అశోక్ విల్లాస్ లో నివాసముంటున్న 27 ఏళ్ల యువ వైద్యురాలు అనన్య రావు తుంగభద్ర నదిలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందింది. బుధవారం మధ్యాహ్నం ఈ సంఘటన జరిగింది.. గురువారం సాయంత్రం బాడీని బయటకు తీసి బంధువులకు అప్పచెప్పారు.. శుక్రవారం అనన్యారావు భౌతిక దేహం దూలపల్లి అశోకా విల్లాస్ నుండి బయలు దేరి. తిరుమలగిరి లోని స్వర్గ వాటికలో అంతఃక్రియలు జరిగాయ. అనన్య మృతి తో కాలనీ లో విషాదం నెలకొంది

# మాదవ్ నాయక్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి

## -రాబర్ట్ వాద్రాపై అవినీతి ఆరోపణలు అర్థరహితం

## -ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 21:మాధవ్ నాయక్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఐఎన్టిఈసి సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సమ్మయ్య అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న జరిగిన ఏ.బి.కె.ఎం.ఎస్. సమావేశంలో చివరి రోజున, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి వర్యులు జి కిషన్ రెడ్డి సమక్షంలో సిఎంపీఫ్ నిధులలో రూ. 1390.25 కోట్లు దివాన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పెట్టుబడి పెట్టగా 663.58 కోట్లు తిరిగి రాగా రూ . 727.27 నష్టాల పేరుతో తిరిగి చెల్లించకపోవడం దానిలో జరిగిన అవకతవకల గురించి ప్రస్తావిస్తూ బీఎంఎస్ లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా పై చేసిన అసత్య ఆరోపణలను చేసిన విషయం అన్ని ప్రతికలలో ప్రచురించ బడిందని ఆ విషయం తెలుసుకొని మాట్లాడాలని మాధవ నాయక్ కి సూచించారు.

2019 సంవత్సరంలో ఈ విషయం వెలుగులోకి రాగా అప్పటి నుండి ఇప్పటి వరకూ కేంద్రంలో అధికారంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. ఇప్పటివరకు సీబీఐ దర్యాప్తు ఎందుకు చేయలేదో కార్మిక లోకానికి తెలియ చేయాలని డిమాండ్ చేశారు.

ఇక పొతే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం 35 వేల కోట్లు బకాయిలు ఉందని అన్నారని అది కూడా కేసీఆర్ ప్రభుత్వం చేసిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెల్సుకోవాలన్నారు.

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనాల గురించి మాట్లాడిన మాధవ నాయక్ రాష్ట్ర ప్రభుత్వం జనక్ ప్రసాద్ ను తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ నియమించిన వెంటనే రాష్ట్రంలో ఉన్న ఒకోటి 25 లక్షల మంది కి సంబందించిన 73 షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ల వేతనాల పెంపు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. దానికి సంబంధించిన పని దాదాపు పూర్తి చేశారని రాబోయే అతికొద్ది కాలంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకే కాకుండా రాష్ట్రంలో ఉన్న ఒక కోటి 25 లక్షల మంది వేతనాలు ఆశాజనకంగా పెరుగనున్నట్టు తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సింగరేణిలో లాభాల వాటా నుంచి 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పిచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకు, జనక్ ప్రసాద్ కు దక్కుతుందన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సింగరేణి కార్మికుల కోసం అనేక హామీలు నెరవేర్చామని ముఖ్యంగా కోటి రూపాయల ప్రమాద బీమా, నూతన బొగ్గు గనుల ప్రారంభం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటు, నూతన నియామకాలు , పెండింగ్ లో ఉన్న వయోపరిమితి పెంపు , నూతన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, బీసీ లైసెనింగ్ ఆఫీసర్ నియామకం, కాంట్రాక్ట్ కార్మికుల నలభై లక్షల ప్రమాద బీమా, వంటి అనేక హామీలు నేరవేర్చామని అన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఐఎన్టీయూ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో కార్మికుల సొంత ఇంటి కల, పెర్క్స్ పైన ఐటీ మాఫీ వంటి హామీలు నెరవేరుస్తామని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం




హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 21 జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ అధ్యక్షతన, తెలుగు విభాగం అధ్యాపకురాలు డా.ఎం. శ్యామల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని అది సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. తెలుగు అధ్యాపకురాలు శ్యామల మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెపుతూ కవుల కవితలను ఉదహరించారు.ఈ కార్యక్రమంతో కళాశాల వైస్ - ప్రిన్సిపాల్ డా. ఎస్. ఓదెలు కుమార్, అకాడమిక్ కో- ఆర్డినేటర్ డా.కె.రాజేంద్ర, స్టాఫ్ సెక్రెటరీ డా.కె. గణేష్, కిరణ్ కుమార్, డా.కె. మాధవి, ఉమాకిరణ్, రాజకుమార్, రవీందక, శ్రీనివాస్ రెడ్డి, రవి ప్రకాశ్, సుష్మ, శ్రీనివాష్, సాయికువంద్, ప్రశాంత, అరుణ్ రాజ్, అధ్యాపకేతర సిచ్చింది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీరు లేక పట్టణ ప్రజలు ఇబ్బందులు...

## సదాశివపేట పట్టణంలో త్రాగడానికి ప్రజలకు మంచినీటిని సరఫరా చేయాలి.

## నల్లల ద్వారా వచ్చే నీరు మొత్తం ఎర్రగా కలుషితమై వస్తున్నాయి

## జిల్లా అధికారులు మున్సిపల్ ఇంజనీర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## సీపీఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(ప్రజాబలం)సదాశివపేట పట్టణంలో గత వారం రోజుల నుండి నల్లాల ద్వారా ఎర్రగా ఉన్న వాటర్ కలుషితమై త్రాగడానికి రాకుండా వస్తున్నాయని, ప్రజలు ఎలా తాగుతారని ,త్రాగడానికి ప్రజలకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని. మున్సిపల్ ఇంజనీర్ ఏం చేస్తున్నారని , తక్షణమే మంచినీటిని సరఫరా చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు సదాశివపేట సిపిఎం ఆఫీస్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో గత వారం రోజుల నుంచి నల్ల నల్లాల ద్వారా నీరు ఎర్రగా కలుషితమే వస్తున్నాయి అన్నారు ఈ నీటిని ప్రజలు ఏ విధంగా తాగుతారో మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలి అన్నారు. గత వారం రోజుల నుంచి ఇలాంటి నీరు సదాశివపేట పట్టణంలో వస్తుందా అధికారులు మాత్రాన నిమ్మకు నీరెత్తినట్టు వివరించడం సిగ్గుచేటు అన్నారు. పట్టణంలో ప్రజలు ఎక్కువ మంది నల్లాల ద్వారా వచ్చి నీటిని తాగుతారని అన్నారు. మీరు ఎర్రగా రావడం త్రాగడానికి రాకుండా ఉండటం వలన ప్రజలు మంచినీటిని కొనుక్కొని త్రాగవలసిన పరిస్థితి దాపురించింది,వారం రోజుల నుంచి నీరు ఎర్రగా వస్తుందా మున్సిపల్ ఇంజనీర్ ఏం చేస్తున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రజలు మంచినీటిని కొనుక్కొని త్రాగడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుంది అన్నారు. పట్టణంలో కొన్ని బస్తీలలో పేద ప్రజలు ఇప్పటికీ ఇంకా ఈ నల్లధర వచ్చే నీటిని తాగుతున్నారని అన్నారు. ఆ ప్రజలకు రోగాలు గనుక వస్తే మున్సిపల్ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. మున్సిపల్ ఇంజనీర్ బాధ్యత రహితంగా వ్యవహరించడం తగదని అన్నారు. సదాశివపేట పట్టణంలో ఎర్రగా ఉన్న నీటిని సరఫరా చేస్తున్న మున్సిపల్ ఇంజనీర్ పై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే పట్టణ ప్రజలకు త్రాగడానికి మంచినీటిని సరఫరా చేయాలని లేదు ఎడల ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ భూషణం ఎంబి ఖయ్యూం మోహన్ తదితరులు పాల్గొన్నారు

## నేర నిరూపణలో సిసి కెమెరాలు కీలకంగా పనిచేస్తాయి
## -మందమర్రి సి.ఐ శశిధర్ రెడ్డి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ పిబ్రవరి 21**నేర నిరూపణలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని ఒక్క సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని మందమర్రి పట్టణ సీఐ శశిధర్ రెడ్డి అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా అంగడిబజార్ లో నెల రోజుల కిందట సీసీ కెమెరాల ఉపయోగం అవసరంపై అవగాహనా కలిపించగా కాలనీ వాసులు సహకారంతో 04 సిసి కెమెరాలు అంగడి బజార్ సెంటర్ లో ఏర్పాటు చేయగా శుక్రవారం కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ



సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన అంగడి బజార్ కాలనీ ప్రజలకి అభినందనలు తెలిపారు.

సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చుని, సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన కాలనీ వాసులను సిఐ శశిధర్ రెడ్డి, స్థానిక ఎస్సై తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు.

## ఇంటర్మీడియట్ పదో తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి :: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి, 21 : (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లాలో ఇంటర్మీడియట్ మరియు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇంటర్ మరియు పదో తరగతి పరీక్షల నిర్వహణ పై శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు ఇంటర్, మార్చి ,21 నుండి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహిస్తామని,దీనికి తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని,ఇంటర్ మొదటి సం.5065, రొండవ సం.4245 మొత్తం 9310 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకు గాను 16 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు,ఈ సంవత్సరం మొదటి సారిగా ప్రతి సెంటర్ లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు, సెంటర్ అడ్రస్ రూట్ మ్యాప్ వివరాలు తెలిపే విధంగా హాల్ టికెట్ పై క్యూఆర్ కోడ్ ముద్రించడం జరుగుతున్నదని అధికారులు తెలిపారు.పదోతరగతిలో 3051 బాలురులు,3717 బాలికలు మొత్తం 6768 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వీటి నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలను,ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపర్డెంట్ ఒక డిపార్టెంటల్ ఆఫీసర్ స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఫ్లయింగ్ వర్ద్ సిట్టింగ్ స్క్వేర్ లను నియమించడం జరిగిందని ఉ.9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని అధికారులు తెలిపారు.ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని,ప్రతి కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎం.స్థాయిలో వైద్య సిబ్బంది, ఓ.అర్.ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేయుటకు పోలిస్ స్టేషనలొ తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు పోలిసు ద్వారా బందొబస్తు కల్పించాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని,పరీక్ష కేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,సెంటర్లలో మాస్ కాపీయింగ్,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్న పత్రాలను పోలిసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూ శాఖ పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలని ,144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు,ఫ్యాన్లు, లైట్లు సరిఅయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చెపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. ఆర్.డి.ఓలు రాజేశ్వర్,రాధాబాయి,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్,డి.ఎం.హెచ్.ఓ డా.రజిత, పోలీసు,విద్యా శాఖ,ఫైర్,ఆర్.టిసి, పోస్టల్, సెస్,ట్రాన్స్పోర్ట్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
### – బోథ్ పట్టణంలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బోథ్ ఎన్నికల ఇంచార్జ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**బోథ్ ప్రజాబలం ప్రతినిధి:** ఈనెల 27న జరగనున్న ఉమ్మడి మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, గెలుపు కోసం నేతలు పకడ్బందీ వ్యూహంతో ముందుకువెళ్లాలని ఎమ్మెల్సీ ఎన్నికల బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శుక్రవారం బోథ్ పట్టణంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కాగా, ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్, భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... పదేళ్ల పాటు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం నిరుద్యోగులను తీవ్రంగా వంచించిందని ఆరోపించారు. భారాస, భాజాపా కలిసిపోయి లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నాయని అన్నారు. యువత నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పినట్లు తెలిపారు. పేద, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 50 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. పట్టభద్రుల ఎన్నిక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఫ్రీ ఫైనల్ గా భావించి గెలిపించుకోవాలని అన్నారు. పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని చెప్పారు. ప్రతీ 50 మంది ఓటర్లకు ఒకరిని ఇంచార్జిగా నియమించుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మొదటి రెండో ప్రాధాన్యత ఓట్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని అన్నారు. ఎలిమినేషన్ ప్రక్రియలో ప్రతి ఓటు కూడా చాలా కీలకమైందని, ఓటర్ మ్యాపింగ్ చేయడం, ఓటర్లను ప్రత్యేకంగా కలవడం ఇలాంటివి చేయాలని సూచించారు. ఈ ఎన్నిక చాలా కీలకమైనదని, ప్రతి ఒక్కరూ చాలెంజ్ గా తీసుకొని సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టేలా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ కూడా ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు:: రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఫిబ్రవరి-21(ప్రజాబలం ప్రతినిధి)** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ ,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై 24 జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని,క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు.టీచర్స్,గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని,పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు.జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 22 వేల 397 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 950 మంది ఓటర్లతో ఓటు హక్కు వినియోగించుకుకొనున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 28 పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 13 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో రిజర్వ్ సహా మొత్తం 181 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరికి అవసరమైన శిక్షణ అందించమని అన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ డివిజన్ అధికారులు తహసిల్దార్లు వచ్చే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయించి అక్కడ అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేశ్వర్ రాధాబాయి డి ఆర్ డి ఓ శేషాద్రి జెడ్పి సీఈవో వినోద్ కుమార్ డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిఐడికి నరసరావుపేట సాయి సాధన చిట్స్ మోసం కేసు

పల్నాడుసాయి సాధన చిట్ ఫండ్ కేసును సీఐడీకి అప్పగిస్తునట్లు జిల్లా ఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు. దర్యాప్తు బృందంలో సభ్యులుగా బాపట్ల ఎస్పి తుషార్ డూడి, రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, మాచర్ల రూరల్ సిఐ హఫీజ్ బాషాలున్నారు. సుమారు 500 మంది ఖాతాదారులను మోసం చేసి సాయి సాధన యజమాని పాలడుగు పుల్లారావు గుంటూరు కోర్టులో లొంగిపోయిన విషయం తెలిసిందే. పుల్లారావు ప్రస్తుతం గుంటూరు జైలులో ఉన్నాడు.

## ఏపీలో జీబీఎస్ టెర్రర్

విజయవాడరాష్ట్రంలో జీబీఎస్ మరణాలు పెరుగుతుండడంతో భయాందోళనలను పెంచుతోంది. ఈ వ్యాధి సోకి ఇప్పటికే ముగ్గురు మరణించారని అధికారులు వెల్లడించారు. మరణాలు, కేసులు పెరగడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కర్నూలు జిల్లాలో మొదటి జీబీఎస్ కేసు నమోదైంది. భగత్ సింగ్ నగర్కు చెందిన గోకారమ్మ(46) అనే మహిళకు జీబీఎస్ వ్యాధి సోకింది. ఆమెకు కర్నూలు జీజీహెచ్ లో చికిత్స అందిస్తున్నారు.

## నడి రోడ్డులో డాక్టర్ పై హత్యయత్నం

**వరంగల్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లాలో దారుణం జరిగింది. కారులో వెళుతున్న వ్యక్తిని కారు ఆపి. ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి దుండగులు పారిపోయారు. వరంగల్ – బట్టుపల్లి మధ్య రహదారిపై ఘటన జరిగింది. దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పోలీసులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. దాడిలో గాయపడిన వ్యక్తి డా.గాదె సిద్దార్థ రెడ్డి గా గుర్తించారు. దాడికి పాల్పడింది ఎవరు.అనే అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్
## రోగులకు అందుతున్న వైద్య సేవల గురుంచి అడిగి తెలుసుకున్న కమిషనర్



**తూప్రాన్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి,21. ప్రాజబలం ప్రతినిధి:-,,మెధక్ జిల్ల తూప్రాన్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఉదయం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ జే. అజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూప్రాన్ ఆసుపత్రికి వచ్చిన ఆయన ఆస్పత్రి లోని ఔట్ పేషంట్స్, ఇన్-పేషంట్స్, ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్, సిబ్బంది ఉన్నారు.

## బిర్యాని కి డబ్బులు అడిగారని హోటల్ సిబ్బంది పై దాడి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**బిర్యాని కి డబ్బులు అడిగారని హోటల్ సిబ్బంది పై దాడి జరిగింది. లాలగూడ లోని సూపర్ స్టార్ హోటల్ లో ఘటన జరిగింది. బిర్యాని కి డబ్బులు అడగడంతో రాడ్డు తో హోటల్ ఫర్నిచర్ ధ్వంసం చేయడంతో పాటు సిబ్బంది పై దాడికి దుండగుడు దిగాడు. ఘటనలో హోటల్ సిబ్బంది కి తీవ్రగాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. హోటల్ యాజమాన్యం పిర్యాదు మేరకు లాలాగూడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రతి రోజు తనకు బిర్యాని ఇవ్వాలని బెదిరిస్తున్నాడని, ఇవ్వకపోతే దాడులకు దిగుతున్నాడని హోటల్ యాజమాన్యంఅంటోంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com